ANDHRA JYOTI, Vijayawada. Regd. No. 375 *** Telephone: 1343

చందాలేఖ

| | పట్టణాలలో రు. పై. | పల్లెటూళ్లలో రు. పై. |
|---|---|---|
| సంవత్సరానికి | 28.00 | 31.00 |
| ఆరు మాసాలకు | 14.00 | 15.00 |
| మూడు మాసాలకు | 7.00 | 7.00 |
| ఒక మాసానికి | 2.40 | 2.05 |

మ్యానేజింగ్ డైరెక్టర్ - ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120704

ప్రాసెస్ బ్లాకులు
అల్టోస్, లైన్ బ్లాకులు సకాలంలో చేయబడును
సంబంధిత వివరములకు వ్రాయండి: ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

సంపుటి 3 :: సంచిక 295 | విజయవాడ, మే 8, 1963 బుధవారం | 6 పేజీలు :: 7 నయాపైసలు

# "చైనా వైఖరి దృష్ట్యా మనము సర్వసన్నద్ధం కావాలి"

## కొలంబో పథకాన్ని ఆమోదించకపోతే చర్చలు జరగబోవని శ్రీ నెహ్రూ స్పష్టీకరణ

## కాశ్మీర్‌తో ప్రమేయం లేకుండా సైనిక సహాయం చేయడానికి అమెరికా, బ్రిటన్‌ల అంగీకారం

## వాషింగ్టన్, లండన్‌లకు త్వరలో శ్రీ టి. టి. కె. పయనం

### ఎట్టి ప్రతిబంధకాలను ఎదుర్కొనవలసి వచ్చినా, పాకిస్తాన్‌తో చర్చలను కొనసాగిస్తామని వివరణ

న్యూఢిల్లీ, మే 7—

కొలంబో ప్రతిపాదనలను చైనా ఎట్టి మినహాయింపు లేకుండా పూర్తిగా ఆమోదించి, వాటిని అమలుజరపే వరకు సరిహద్దుకు సంబంధించిన ప్రధాన సమస్యపై చైనా ప్రభుత్వంతో ఇండియా ఎట్టి సంప్రతింపులు జరపజాలదని ప్రధాని నెహ్రూ నేడు లోకసభలో స్పష్టం చేశారు.

తమ దురాక్రమణ ఫలితంగా సరిహద్దులలో ఏర్పడిన పరిస్థితి ప్రాతిపదికపై సరిహద్దు సమస్యను సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకొనడంపట్ల చైనా ఆసక్తి చూపుతున్నట్టు కానవస్తున్నదని ఆయన అన్నారు.

ఇండియాకు అమెరికా సహాయం కాశ్మీర్ సమస్యతో సహా ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య విభేదాల పరిష్కారంతో ముడివడిలేదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్ స్పష్టంగా పేర్కొన్నారని ప్రధాని వెల్లడించారు.

ఇండియాకు వ్యతిరేకంగా చైనా విరుచుకుపడరని బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాల మంత్రి డంకన్ శాండ్స్‌కు తాను స్పష్టం చేసినట్టు ప్రధాని నెహ్రూ వెల్లడించారు.

ఇండో-పాకిస్తాన్ సంభాషణలను గురించి ప్రస్తావిస్తూ అయిదు పట్టాలుగా జరిగిన ఈ సంభాషణలలో ఇప్పటివరకు ఎట్టి ఫలితాలు లేకపోవడం నివారింపదగ్గ విషయమని ఆయన అన్నారు. ఎన్ని అవాంతరాలు, చిక్కులు వున్నప్పటికీ చర్చలను కొనసాగించవలసినదే మన దృఢసంకల్పమని ఆయన వివరించారు.

ఇండియా శాంతి విధానాలకు అనుగుణంగా పాకిస్తాన్‌తో కలసి నిర్యుద్ధ ప్రకటన చేయడానికి తాను సిద్ధంగా వున్నానని ప్రధాని నెహ్రూ నేడు పునరుద్ఘాటించారు.

కాశ్మీర్ విభజనకు కొన్ని ప్రతిపాదనలు వచ్చినవన్న వార్తలను గురించి కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ హృద్యానాలమధ్య శ్రీనెహ్రూ ఇలా అన్నారు: "కాశ్మీర్ లోయను విభజించాలన్న సూచన అత్యంత హానికరమైనదనీ, అది మనకు అమోదయోగ్యమైనదికాదని మనము స్పష్టపరిచాము."

#### శ్రీ నెహ్రూ ప్రకటన పూర్తి పాఠం

లోకసభలో శ్రీ నెహ్రూ చేసిన ప్రకటన పూర్తిపాఠం ఇది:

"మిత్రదేశాలకు చెందిన అనేకమంది ప్రముఖులు గత పది రోజులలో ఢిల్లీ సందర్శించారు వారి రాక సందర్భంలో ఉభయులకు ఆసక్తిదాయకమైన రంగాలలో పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకొన్నారు.

అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ పెకింగ్‌నుంచి ఢిల్లీవెడుతూ ఏప్రిల్ 26వ తేదీ రాత్రి ఇక్కడకువచ్చి 27 వ తేదీ రాత్రి కయిరో వెళ్ళారు.

"బ్రిటిష్ వర్తక సేనాని లార్డ్‌మౌంట్‌బాటెన్ ఏప్రిల్ 30 వ తేదీ ఇక్కడకు వచ్చి మే 3 వ తేదీన లండన్ వెళ్ళారు. బ్రిటిష్ కామన్వెల్త్ సంబంధాలమంత్రి డంకన్‌శాండ్స్ ఈ నెల ఒకటవ తేదీనుంచి నాలుగవ తేదీవరకు ఇక్కడే వున్నారు. అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్, ఫిలిప్‌టాల్బాట్, విలియమ్ బుండీలతో కలసి ఈ నెల రెండవ తేదీనుంచి నాలుగవ తేదీవరకు ఇక్కడే వున్నారు. ఇంతేగాకుండా గత వదిరోజులలో ఇండో-పాకిస్తాన్ ప్రతినిధుల మధ్య కరాచీలో అయిదవ ఘట్టం చర్చలు జరిగాయి.

"ఈ కాలంలోనే మన ఆర్థిక, రక్షణ సమన్వయశాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి న్యూయార్క్, అస్ట్రేలియాలలోని సుహృద్భావ పర్యటన జరిపారు కాబట్టి ఈ సంభాషణలను గురించి, చర్చలను గురించి తెలుసుకొనాలని సభ్యులు కోరడం సహజం ఈ సందర్భంలో అనేక కాలింగ్ అటెన్షన్ నోటీసులు నాకు చేరాయి. గత వది రోజులలో జరిగిన పరిణామాలను వివరించడానికి నేను ఈ అవకాశాన్ని వినియోగించుకొంటున్నాను.

"రహస్యంగా పరిగణించవలసిన అంశాలు కొన్ని వుంటాయి కాబట్టి విదేశాల ప్రభుత్వ ప్రతినిధులతో జరిపిన చర్చల వివరాలన్నింటినీ ఇక్కడ వెల్లడించజాలను.

"కాశ్మీర్ వివాదంతో సహా పాకిస్తాన్‌తో మనకుగల సమస్య లన్నింటినీ పరిష్కరించుకొనాలని భారత ప్రభుత్వం ఆతురత చెందుతున్న విషయం సభవారికి తెలుసు. ఇండియా, పాకిస్తాన్‌లు శాంతి, స్నేహాలతో ఇరుగుపొరుగున మనాలన్న దృష్ట్యా పాకిస్తాన్‌లో ఒక ఒప్పందం కుదుర్చుకొనడానికి మనము కాయశక్తులా కృషి చేశాము."

"నా సహచరుడు, రైల్వే శాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఇండో-పాకిస్తాన్ చర్చలలో భారత ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహించారు. పాకిస్తాన్‌తో ఒక ఒప్పందం కుదుర్చుకొనాలన్న ఆకాంక్షకు అనుగుణంగా ఆ సంభాషణలలో ఆయన గొప్ప ఓర్మి ప్రదర్శించారు.

"పాకిస్తాన్ పత్రికలు, నాయకులు రెచ్చగొట్టే ధోరణిలో ఎన్ని ప్రకటనలు చేసినా, ఎన్ని చిక్కులు వచ్చినా ఇండో-పాక్ సంభాషణలలో సర్దార్ స్వర్ణసింగ్ చాలా సౌమ్యంగా ఓర్మితో వ్యవహరించారు. పాకిస్తాన్‌తో స్నేహసహకారాలు పెంపొందించుకొనాలన్న మన లక్ష్యానికి అనుగుణంగా ఆయన ఆ సంభాషణలలో తన బాధ్యతలను నిర్వహించారు.

"అరబ్ రిపబ్లిక్ ప్రధాని అలీసబ్రీ న్యూఢిల్లీ వచ్చినప్పుడు చైనా నాయకులతో తాను జరిపిన చర్చలపై తన దృక్పథాన్ని గురించి మనకు వివరించారు. కొలంబో సూచనలపై తన మినహాయింపులను ఉపసంహరించుకొనడానికి చైనా సిద్ధంగా లేనందువల్ల కొలంబో ప్రతిపాదనలను అమలుజరపడం చైనా సుముఖంగా లేదని, కొలంబో ప్రతిపాదనలను సూత్రప్రాయంగా ఆమోదించడం ప్రాతిపదికగా సరిహద్దు సమస్యకు సంబంధించిన ప్రధానమైన అంశాలపై చర్చలు ప్రారంభించడానికి అది సిద్ధంగా వున్నదని సభ్యులతో జరిపిన సంభాషణలవల్ల మనకు అర్థమైనది.

"అంతే సరిహద్దులలో తనకు తానుగా సృష్టించిన పరిస్థితినే కొనసాగించడానికి చైనా సిద్ధంగా వున్నదన్న మాట కొలంబో రాష్ట్రాలు సూచించినట్టు పశ్చిమ రంగంలోని విస్తృతీకరణ ప్రాంతంలో ఉభయుల సేనలు వుండడానికి చైనా అంగీకరించనంలేదు. తమ దురాక్రమణ ఫలితంగా సరిహద్దులో మార్పు చెందిన పరిస్థితుల ప్రాతిపదికపై మాత్రమే సరిహద్దు వివాదాన్ని పరిష్కరించుకొనడానికి చైనా సిద్ధంగా వున్నట్టు కానవస్తున్నది.

"కొలంబో ప్రతిపాదనలకు ఎట్టి మినహాయింపులు లేకుండా ఆమోదించి, ఆ విపరీతములను అమలు జరిపేవరకు సరిహద్దుకు సంబంధించిన ప్రధాన విభేదాలపై ఎట్టి చర్చలను మనము ఆమోదించజాలము.

(మిగతా 2 వ పేజీలో)

మొన్న మూడవ తేదీన రక్షణ శాఖ కార్యాలయంలో తనను కలుసుకొనవచ్చిన బ్రిటిష్ కామన్‌వెల్త్ మంత్రి శ్రీ డంకన్ శాండ్స్‌కు స్వాగతం చెబుతున్న రక్షణ మంత్రి శ్రీ చవాన్

## చైనా ప్రభుత్వం అమానుష చర్యలు

### భారతీయ యుద్ధ ఖైదీలను రోడ్లపై పరేడ్ చేయించినట్టు శ్రీ చవాన్ వెల్లడి

### విడుదలకు ముందు కొద్ది రోజులవరకు వారికి సరిఅయిన ఆహారాన్ని యివ్వలేదని వివరణ

న్యూఢిల్లీ, మే 7—

చైనా ప్రభుత్వం భారతీయ యుద్ధ ఖైదీలను చైనా వీధులలో పరేడ్ చేయించినదని, వారిని విడుదల చేయడానికి ముందు కొలంబో వాలాలు మాత్రమే సరిఅయిన ఆహారాన్ని యివ్వడం జరిగినదని రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు లోకసభలో చెప్పారు.

చైనీస్ వర్తకత్వం అప్పగించిన భారతీయ సైనికులు అధికారుల వైద్య పరీక్ష ఇప్పటికీ జరుగుతున్నదని, పరీక్ష చేసిన తర్వాత కొందరిని అనుమతిలో చేర్చుతారని అయితే వారందరి దేహ పరిస్థితి బాగానే వున్నదని ఆయన అన్నారు.

శ్రీ హేమ్ బారువా అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ యుద్ధ ఖైదీలను పరేడ్ చేయించడం అంతర్జాతీయ సంప్రదాయాలకు వ్యతిరేకమని చెప్పారు. ఈ విషయాన్ని చైనీస్ వర్తకత్వ దృష్టికి తీసికొని వచ్చామని ఆయన అన్నారు.

శ్రీమతి కారదా ముఖర్జీ అడిగిన స్వల్ప వ్యవధి ప్రశ్నకు రక్షణ మంత్రి జవాబిస్తూ, బ్రిగేడియర్ దాల్వీనుంచి 26 మంది సైనికాధికారులను చైనీయులు ఇటీవల కుమంగ్‌వద్ద భారతీయ రెడ్‌క్రాస్ బృందానికి అప్పగించారని చెప్పారు.

చైనీయులు అప్పగించిన యుద్ధ ఖైదీలకు సక్రమమైన స్వాగతం లభించలేదన్న ఆరోపణను ఆయన ఖండించారు.

మన సైనికాధికారులకు తమ సిద్ధాంతాలను బోధించడానికి చైనీయులు యత్నించారేమో తెలిసికొన్నారా అని శ్రీ డి. సి. శర్మ అడుగగా, ప్రస్తుతం వైద్య పరీక్ష జరుగుతున్నదని, తర్వాత ఈ విషయాన్ని పరిశీలించగలమని, ఎవరైనా చైనా సిద్ధాంతాల ప్రభావానికి లోనైనట్టు తన్పించిన వారిలో ఎదురు చర్యలు తీసికొనగలమని శ్రీ చవాన్ అన్నారు.

చైనీయులు మొదట భారతీయ యుద్ధ ఖైదీలను హాంగ్‌కాంగ్‌కు పంపించడానికి వంకలించారని, అయితే ఇండియా తెలిపిన నిరసనను పాక్షికంగా ఆమోదించి రెడ్‌క్రాస్‌కు అప్పగించారని ఆయన చెప్పారు.

కొంతమంది ఖైదీలను చైనీస్ అధికారులు ఇండియా వ్యతిరేక ప్రచారానికి వినియోగించుకొన్న మాట వాస్తవమేనా అని శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నించారు.

దీనికి శ్రీ చవాన్ సమాధానమిస్తూ మొన్న విడుదల చేసిన ఈ 26 మందిని చైనా అంతటా త్రిప్పించారని, వారంతా వారిని తమ సిద్ధాంతాల ప్రభావానికి లోనుచేయడమే చైనా ఉద్దేశ్యమై వుండవచ్చునని చెప్పాడు.

విడుదలయి వచ్చిన వారందరికి సరిఅయిన వైద్య సౌకర్యాలను కల్పించగలమని ఆయన హామీనిచ్చారు. చైనాలో వున్న 2 311 మంది భారతీయ యుద్ధ ఖైదీలలో ఇప్పటివరకు 1 364 మంది మాత్రమే తిరిగి అప్పగింత జరిగినదని ఆయన అన్నారు

అత్యయిక పరిస్థితి దృష్ట్యా రక్షణ అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనే విషయాలు వివరించడానికి ప్రతి రోజూ ఒక గోష్ఠి నిర్వహించగలమని అంతకు ముందు రక్షణ మంత్రి శ్రీ చవాన్ అన్నారు.

## మూడవ పంటగా వరి

### తిరువేంద్రం జిల్లా రైతుల కృషి

తిరువేంద్రం, మే 7-తిరువేంద్రం జిల్లాలోని అతియనూరు బ్లాకులో కొలిసారిగా 140 ఎకరాలలో మూడవ పంటగా వరి పండించారు.

వ్యవసాయోత్పత్తి అభివృద్ధి సాధన దృష్ట్యా బ్లాకు అధికారులు చేసిన సూచన ననుసరించి రైతులు ఈ పంట వేశారు. వారికి బ్లాకు అధికారులు అన్ని సౌకర్యాలు కల్పించారు.

## మీ దీక్ష మన దేశానికి రక్ష

## మధ్యప్రదేశ్ అసెంబ్లీకి శ్రీ డి. పి. మిశ్రా ఎన్నిక

రాయపూరు, మే 7—రాయపూరు జిల్లాలోని కాన్‌కేర్ నియోజక వర్గం నుంచి మధ్య ప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ద్వారకా ప్రసాద్ మిశ్రా ఎన్నికైనట్టు ఎన్నికల ప్రకటించారు.

శ్రీ మిశ్రా 6,017 వోట్ల మెజారిటీతో ప్రజా-సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ కమల్ నారాయణ్ శర్మను వోడించారు.

ఆసియన్ న్యూస్ ఏజెన్సీస్ కార్య నిర్వహక సంఘానికి చెందిన ముగ్గురు సభ్యులు కిందటి వారాంతంలో బొంబాయి సమావేశంలో పాల్గొనడానికి వచ్చారు.

## తాజావార్త

కయిరో, మే 7—అరబ్ రిపబ్లికన్ ప్రధాని శ్రీ అలీసబ్రీ ఇటీవల చౌ, నెహ్రూలతో తాను జరిపిన చర్చలఅనంతరం చైనా-ఇండియా సరిహద్దు వివాద పరిష్కారానికి కొలంబో రాష్ట్రాలు చేసిన ప్రతిపాదనలకు చైనా ఆమోదాన్ని సాధించడానికి అ రాష్ట్రాలు తమ కృషిని కొనసాగించాలని సూచిస్తూ సింహళం ప్రధాని శ్రీమతి సిరిమావో బండారు నాయకేకు ఒక లేఖ వ్రాసినట్టు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

## సెరాజుద్దీన్ కేసుపై సమగ్రమైన చర్చ

### సుప్రీం కోర్టు జడ్జిని నియమించడానికి నిశ్చయించినట్టు ప్రధాని నెహ్రూ ప్రకటన

### గనులు, ఇంధనాల శాఖ మంత్రి శ్రీ మాలవీయ రాజీనామా సమస్య ప్రస్తుతం లేదని రాజ్యసభలో వివరణ

న్యూఢిల్లీ, మే 7—

సెరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలను గురించి సమగ్రమైన చర్చను జరిపే నిమిత్తం సుప్రీం కోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి పేరును సూచించవలసిందిగా ప్రధాన న్యాయమూర్తిని తాను కోరానని ప్రధాని నెహ్రూ నేడు రాజ్యసభలో ప్రకటించారు.

సెరాజుద్దీన్ కేసుకు సంబంధించిన సమాచారం రాజీనామా ఇచ్చే ప్రశ్న ఇప్పుడు ఉత్పన్నం కాదని చెప్పారు.

నన్నిటిని తాను ఆటార్నీ జనరల్‌కు సమర్పించానని, అయితే పరిమితమైన వివరాలు మాత్రమే ఆయనకు లభ్యం కావడంవల్ల సమగ్రమైన చర్చను జరపలేకపోయారని శ్రీ నెహ్రూ అన్నారు

కాని శ్రీ కె. డి. మాలవీయకు సంబంధించిన కంపెనీల పత్రాలలోని ఎంట్రీలను గురించి సమగ్రమైన చర్చను జరపించాలని అటార్నీ జనరల్ తన దగ్గర వున్న పత్రాల ఆధారంగానే సూచించారని ఆయన చెప్పారు

అందువల్ల ఈ చర్చను నిర్వహించే నిమిత్తం సుప్రీం కోర్టుకు చెందిన ఒక న్యాయమూర్తి పేరును సూచించవలసిందిగా ఇండియా ప్రధాన న్యాయమూర్తిని తాను కోరానని ఆయన అన్నారు.

శ్రీ ఎ. బి. వాజ్‌పాయ్ అడిగిన ప్రశ్నకు ఆయన సమాధాన మిస్తూ, కేంద్ర మంత్రి పల్లా ఆయన పదవిని కొనసాగిస్తారని ప్రధాని చెప్పారు.

ఆయన తన పదవిని కొనసాగిస్తారని, ఆయన చిత్తశుద్ధిని రాజీనామాచేయాలన్న సమస్యను ఉత్పన్నం చేయవలసినది ప్రధాని అయిన తానేనని, అయితే ఆ సమస్య ఇప్పుడే ఉత్పన్నం అయినదని తాను భావించడంలేదని ఆయన వివరించారు.

అయితే వారాల క్రితం సెరాజుద్దీన్ కంపెనీ వ్యవహారాలు తన పరిశీలనలోనికి వచ్చినప్పుడు, ఇందుకు సంబంధించిన పత్రాలను తాను శ్రీ మాలవీయ ముందుంచానని, ఆయన వెంటనే రాజీనామా చేయడానికి సిద్ధంగా వున్నానని చెప్పారని శ్రీ నెహ్రూ అన్నారు.

అయితే శ్రీ మాలవీయ రాజీనామాచేయడానికి సిద్ధపడినప్పటికి, ఆ సమయం ఇంకా రాలేదని తానాయనకు తెలియజేశానని అందువల్ల ఆయన పదవిని కొనసాగిస్తారని ప్రధాని చెప్పారు.

## విలియన్ బోస్ కమిషన్ నివేదిక

### మొదటిభాగం వెల్లడిపై పోలీసుల దర్యాప్తు

న్యూఢిల్లీ, మే 7—విలియన్ కమిషన్ నివేదిక మొదటిభాగం వెల్లడైన వెంటనే హోంమంత్రిత్వశాఖకు చెందిన ప్రత్యేక పోలీసు శాఖ ఢిల్లీలోను, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్‌లలోని ప్రధాన నగరాలలోను దర్యాప్తు ప్రారంభించినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా విన్న ఇక్కడ తెలియవచ్చింది.

కేంద్ర నేర పరిశోధన శాఖవారు, హోంమంత్రిత్వశాఖలోని ప్రత్యేక పోలీసు శాఖవారు ఈ దర్యాప్తు ప్రారంభించారు.

విలియన్ బోసు ఒకేసారి మొదటిభాగం గల కొన్ని ప్రతులను కొంతమంది పార్లమెంటు సభ్యులకు పంపిన విషయం పాఠకులకు విదితమే.

## విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 7—

విజయవాడలో నేటి గరిష్ఠ ఉష్ణోగ్రత 111 ఫారన్‌హైట్ డిగ్రీలు ఉన్నది.

## కొచ్చిన్‌లో పెట్రోల్ శుద్ధి కర్మాగారం నిర్మాణం

### ఫిలిప్స్ కంపెనీతో ఇండియా ప్రభుత్వం కుదుర్చుకొన్న ఒప్పందం వివరాలు

న్యూఢిల్లీ, మే 7—

కొచ్చిన్‌లో నాలుగవ పెట్రోల్ శుద్ధి కర్మాగారాన్ని స్థాపించడానికి అమెరికాకు చెందిన ఫిలిప్స్ పెట్రోలియం కంపెనీకి, ప్రభుత్వానికి మధ్య జరిగిన ఒప్పందం ముఖ్యాంశాలను తెలియజేస్తూ గనులు, ఇంధనం శాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు పార్లమెంట్ ఉభయ సభలలో ఒక ప్రకటన చేశారు.

ఈ ఒప్పందంపై న్యూఢిల్లీలో ఏప్రిల్ 27 వ తేదీన సంతకాలు జరిగాయి.

ఈ ప్రకటన వివరాలు ఇవి:

ఈ ఒప్పందం ప్రకారం నెలకొల్పనున్న పెట్రోల్ శుద్ధి కర్మాగారం ప్రమాణం సాలుకు 25 లక్షల టన్నులు. 35 లక్షల టన్నులవరకు దాని ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచవచ్చు. ఇది ప్యాక్టరీ పని ప్రారంభించి రెండు, మూడేళ్ళు గడచిన తర్వాత అదనపు ఖర్చుతో సాధ్యం కాగలదు.

ఈ ఫ్యాక్టరీని ఒక కొత్త కంపెనీ నిర్వహిస్తుంది. ఆ కంపెనీలో ఇండియా ప్రభుత్వానికి నూటికి 51 వంతుల వాటాలు వుంటాయి. ఫిలిప్స్ కంపెనీకి నూటికి 26 వంతులు, డి.కన్ బ్రదర్స్ కంపెనీకి రెండు వంతులు. ఇండియా ప్రభుత్వం కర్జయిన్న గల భారత పౌరులు, ఇతర పార్టీలకు 22 వంతుల వాటాలు వుంటాయి. ఫిలిప్స్ కంపెనీవారు రాబోయే దూసంలో పెట్టుబడి పెడతారు. ఇతరులు ఇండియన్ కరెన్సీలో పెట్టుబడి పెడతారు

ఈ ఫ్యాక్టరీ నిర్మాణానికి దాదాపు 17 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా

[మిగతా 2 వ పేజీలో]

1963 మే 8 బుధవారం
శ్రీశోభకృత్నామసంవత్సర
వైశాఖ పూర్ణిమ
పూర్ణిమ : రా॥ 10-53
స్వాతి : సా॥ 2-42
వర్జ్యం రా॥ 8-58 నుంచి 10-45వరకు
1963 మే 9 గురువారం
శ్రీశోభకృత్నామసంవత్సర
వైశాఖ బహుళ పాడ్యమి
పాడ్యమి : రా॥ 1-07
విశాఖ : సా॥ 5-32
వర్జ్యం: రా॥ 9-59 నుంచి 11-46వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

## నెహ్రూ ప్రకటన

కాశ్మీర్ సమస్యకు అమెరికా, బ్రిటన్‌లు ఇవ్వవలసిన దాని కంటె ఎక్కువ ప్రాధాన్యమిస్తున్నవా అని అనుమానం కలుగుతున్నది. చైనా దురాక్రమణ ప్రమాదంనుంచి భారత ఉపఖండం రక్షణకు ఇండియా, పాకిస్తాన్‌లు సమష్టి కృషి చేయవలసిన అగత్యాన్ని మనం అంగీకరించాము. అందుచేతనే బ్రిటన్, అమెరికాల కోర్కెను మన్నించి పాకిస్తాన్‌తో చర్చలు సాగించాము. ఇప్పటికివి అయిదు దఫాలు జరిగినా ఫలోన్ముఖం కాలేదు. అయినా, మరొకసారి చర్చలు కొనసాగించడానికి సమ్మతించాము.

మత ప్రాతిపదికపై కాశ్మీర్ సమస్యను పరిష్కరించడం అసాధ్యమని, అందుకు ఇండియా ఎన్నటికి అంగీకరించదని అమెరికా, బ్రిటన్‌లు ఈపాటికి గ్రహించి వుండాలి. ఈ విషయాన్ని మనం పెక్కుసార్లు స్పష్టం చేశాము. అయినా, పాకిస్తాన్ తన మూర్ఖపు పట్టుదలను విడనాడడం లేదు. మత రీత్యా కాశ్మీర్ యావత్తు తనకు రావలసినదేనని కోరుతున్నది. దీనికి అంగీకరించడం కొరవితో తల గోకుకొనడమే కాగలదు; తిరిగి దేశ విభజననాటి సంఘటనలు పునరావృత్తం కాగలవు. వీటివల్ల ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య స్నేహ బాంధవ్యాలు పెంపొందకపోగా, ఇప్పటి ద్వేష భావం ద్విగుణీకృతం, త్రిగుణీకృతం కాగలదు. కనుక అది వివాదానికి పరిష్కార మార్గం కానేరదు. దానికి మనం సూచించినట్టు, ప్రస్తుత యుద్ధ విరమణ రేఖను కొద్ది మార్పులతో సరిహద్దుగా అంగీకరించడమే సరియైన పరిష్కార మార్గం. దీనికి పాకిస్తాన్‌ను బ్రిటన్, అమెరికాలు ఒప్పించడమో, అది సాధ్యం కానిపక్షంలో తమ ప్రయత్నాలకు తిలోదకాలివ్వడమో సమంజసం.

కాశ్మీర్ సమస్య పరిష్కారానికి, ఆయుధ సహాయానికి ముడిపెట్టడం తగదని తాను ఇటీవల అమెరికా విదేశాంగ మంత్రి డీన్ రస్క్, బ్రిటిష్ కామన్వెల్త్‌శాఖ మంత్రి డంకన్ శాండ్స్‌లకు స్పష్టం చేసినట్టు ప్రధాని నెహ్రూ నేడు లోక సభలో ప్రకటించారు. దీనికి వారు అంగీకరించినట్టు కూడా ఆయన తెలిపారు. నిజానికి, కాశ్మీర్ సమస్యకు, పశ్చిమ రాజ్యాల ఆయుధ సహాయానికి ముడిపెట్ట వలసిన అగత్యం లేదు. కాశ్మీర్ సమస్య గత పదిహేనేళ్ళుగా ఇండో—పాక్ సంబంధాలను ద్వేష కలుషితం చేస్తున్నమాట నిజమే. అయినప్పటికి, పాకిస్తాన్ సైనిక కూటాలలో చేరి తన ఆయుధ బలాన్ని విశేషంగా పెంచుకొంటున్నప్పటికి మనం ఇంతకాలమూ ఎవరిని సైనిక సహాయం చేయవలసిందిగా నోరు తెరచి అడుగలేదు. శాంతియుత పరిష్కారాన్ని మనం కోరడమే దీనికి కారణం. మన శక్తిని ఆర్థికాభివృద్ధి పైననే కేంద్రీకరించాము. ఇప్పుడు మనం ఆయుధ సహాయాన్ని కోరడంకూడా పాకిస్తాన్‌ను, కాశ్మీర్ సమస్యను దృష్టిలో పెట్టుకొని కానేకాదు; చైనా విస్తరణ వాదాన్ని తట్టుకొనగల విధంగా మన సైనిక శక్తిని వృద్ధి చేసుకొనడం కోసమే పాశ్చాత్య రాజ్యాల నుంచి సహాయాన్ని కోరుతున్నాము.

ఈ విషయం స్పష్టంగా కనబడుతున్నప్పటికీ, ఇండియా రక్షణ శక్తి పెరుగడం తనకు ప్రమాదమని పాకిస్తాన్ చెబుతున్న అభ్యంతరాలకు అమెరికా, బ్రిటన్‌లు చెవి ఒగ్గవలసిన అవసరం వున్నదా? ఇంతవరకు తాము పాకిస్తాన్‌కు ఆయుధ సహాయం చేసినది అది ఇండియాపై ప్రయోగింపబడదనే భరోసాపైనే కాదా? అదే విధమైన హామీని ఇండియా సయితం ఇవ్వడం లేదా? పాకిస్తాన్‌తో నిర్యుద్ధ సంధిని చేసుకొనడానికి ఇండియా తన సంసిద్ధతను పెక్కుసార్లు వ్యక్తపరచింది. దీన్నే ప్రధాని నెహ్రూ నేడు మరొకసారి లోకసభలో ప్రకటించారు. అయినా, ఇండియా కోరుతున్న దీర్ఘకాలిక సహాయం చేయడానికి అమెరికా, బ్రిటన్‌లు తటపటాయించడం తగునా?

నేటి ప్రకటనలోనే ప్రధాని తెలిపినట్టు చైనా మొండి పట్టుదల కారణంగా ఇప్పుడప్పుడే దానితో సంభాషణలు ప్రారంభం కాగల సూచనలు లేవు. అంతే కాక, తప్పును మనపై నెట్టివేస్తూ అది చేస్తున్న విష ప్రచారం నానాటికి అధిక మవుతున్నది. సంభాషణలు ప్రారంభమయ్యేవరకు తాను ఓపికతో వేచి వుండగలనని అది పైకి ధర్మ వన్నాలు పలుకుతున్నది. అయినా అది తనకు అనుకూలమైన అదనులో తిరిగి దాడి చేయగల ప్రమాదం తొలగిపోలేదు. కనుక మరొకసారి మనం ఏమరుపాటుగా వుండడం జరగదు, జరగరాదు. మన సర్వ శక్తులను వినియోగించి మన రక్షణ శక్తిని పెంపొందించుకొనక తప్పదు. పాకిస్తాన్ మనతో కలిసి వచ్చినా రాకపోయినా, పశ్చిమ రాజ్యాలు సహాయం చేసినా చేయకపోయినా మన రక్షణ కృషి నిరంతరాయంగా సాగిపోవలసిందే.

పశ్చిమ రాజ్యాల ఆయుధ సహాయం మనకు ప్రస్తుత విపత్కాలంలో అత్యంతోపయుక్తం కాగలదన్నమాట నిజమే. కాని, దాని కోసం కాశ్మీర్‌ను పణంగా పెట్టడానికి మనం ఎన్నటికి అంగీకరించలేము. భారత ప్రజల ఈ దృఢ దీక్షనే లోకసభలో ప్రధాని ప్రకటన మరొకసారి వ్యక్తం చేస్తున్నది.

## శ్రీ హుమయూన్ కబీర్‌కు శ్రీ టి. ఎన్. కౌల్ విందు

మాస్కో, మే 7—ఇండియా శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ గౌరవార్థం మాస్కోలోని భారత రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్ విందు ఒకటి ఏర్పాటు చేశారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

# విద్యావిధానంలో మార్పు

## సెకండరీ, యూనివర్శిటీ దశలలో అత్యవసరమని కేంద్ర సంఘం సూచన

### ప్రాథమిక విద్యాభివృద్ధికి రాష్ట్ర సంస్థల ఏర్పాటు

న్యూఢిల్లీ, మే 7—

పరీక్షలలో విద్యార్థుల వైఫల్యాల సంఖ్యను తగ్గించడానికి సెకండరీ, యూనివర్సిటీ దశలలో విద్యా విధానాన్ని పునర్వ్యవస్థీకరించే నిమిత్తం వెంటనే తగు చర్యలు గైకొనాలని కేంద్ర విద్యా సలహా సంఘం సిఫార్సు చేసింది.

విద్యా మంత్రిత్వశాఖ సిఫార్సుల మేరకు ఏర్పరించిన పరీక్షల నిర్వహణ సంస్థలు పరీక్షా విధానాన్ని పునర్వ్యవస్థీకరించే విషయమై తగు చర్యలు తీసుకొనాలన్న తీర్మానాన్ని విద్యా మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ పి. ఎన్. కృపాల్ ప్రవేశపెట్టగా సమావేశం ఆమోదించింది.

హైస్కూలు దశలో నిర్వహించే పరీక్షలలో విద్యార్థుల వైఫల్యాల సంఖ్యను తగ్గించడానికి క్రమబద్ధమైన పద్ధతిలో తగు చర్యలను తీసుకొనే విషయమై పరిశీలించే నిమిత్తం విద్యా శాఖల కార్యదర్శులు, పరీక్షల నిర్వహణ సంస్థల అధ్యక్షులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనికూడా తీర్మానించారు.

విద్యా ప్రమాణాలు దిగజారిపోతున్న సమస్యను విశేషంగా పరిశీలించాలని విద్యా మంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలి అన్నారు.

ఇతర దేశాలవారితో పోల్చుకున్న పక్షంలో మామూలుగా భారతీయ విద్యార్థి అధ్యయనంలో వుండవలసిన బుద్ధి సూక్ష్మత కొరవడినదని తాను భావించడంలేదని చెప్పారు.

యూనివర్సిటీలలో విద్యార్థుల వైఫల్యాల సమస్యను యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ పరిశీలనకు పంపవచ్చునని శ్రీమాలి చెప్పారు.

పరీక్షలలో ఎక్కువ శాతం వైఫల్యాలు సంభవిస్తున్న ఫలితంగా విద్యార్థులలో నిరుత్సాహం హెచ్చడానికి, ఆర్థిక వనరులు వృథాకావడానికి కారణమవుతున్నట్టు సమావేశం చేసిన తీర్మానంలో పేర్కొనబడింది. ఈ వృథా ఖర్చులను తొలగించడానికి విద్యా శాఖాధికారులు తగు చర్యలు గైకొనాలని కోరారు.

విద్యాబోధన, అధ్యయనం పద్ధతులను త్వరితగతిని మెరుగుపరచాలని స్కూలు కార్యక్రమాలను అమలుజరపడంలో ప్రత్యేక శ్రద్ధ గైకొనాలని, సూచించారు.

### పరిశోధకులకు ఇతోధిక సౌకర్యాలు

జాతీయ విద్యా పరిశోధనా శిక్షణ సంస్థలో పరిశోధకులు, తదితర విద్యావేత్తల సమష్టి ప్రయోజనాలగల విద్యా సమస్యలను సమన్వయ కృషిద్వారా పరిష్కరించడానికి వారు జరిపే పరిశోధనా కార్యక్రమాలకు ప్రభుత్వం ఇతోధిక సౌకర్యాలను కలుగజేయడానికి నిశ్చయించినదని విద్యా మంత్రి చెప్పారు.

సెకండరీ స్కూళ్ళ సైన్సు ఉపాధ్యాయులకు తగు శిక్షణ గరపే నిమిత్తం జాతీయ విద్యా పరిశోధన మండలి యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ తోడ్పాటుతో నాలుగు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్టు ఆయన చెప్పారు.

కాలక్రమేణ అన్ని సబ్జక్టులలోను ఉపాధ్యాయులకు శిక్షణతరగతులను ఏర్పాటుచేయవలసిన అవసరం కలదని శ్రీమాలి నొక్కి చెప్పారు.

శ్రీ కృపాల్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ జరిగిన సందర్భంలో ఉత్తీర్ణుల సంఖ్యను పెంచాలనే సంకల్పంతో విద్యా ప్రమాణాలు దిగజారిపోనడానికి అనుమతించరాదని ప్రముఖ విద్యావేత్తలు, కొంతమంది రాష్ట్ర మంత్రులు ఉద్ఘాటించారు.

కేంద్ర విద్యా శాఖ ఉపమంత్రిణి డాక్టర్ శ్రీమతి సౌందరమ్ రామచంద్రన్ మాట్లాడుతూ విద్యాభ్యాసంలో అర్థవంతమైన అనుసరించాలన్న ధోరణి సముచితంకాదని, విద్యను పునాదినుంచే పటిష్ఠం చేసుకొంటూ రావాలని అన్నారు.

ప్రతి రాష్ట్రంలోను విద్యా ప్రమాణాలు ఇంతగా దిగజారిపోయిన పరిస్థితి మన దేశంలో ఏర్పడిందని. ఈ పరిస్థితిని మెరుగుపరచడానికి తప్పక తగు చర్యలు తీసుకొనాలని శ్రీమాలి చెప్పారు.

### ఉత్తీర్ణుల సంఖ్యలో గత పదేళ్ళుగా మార్పులేదు

ఉత్తీర్ణుల సంఖ్యలో గత పదేళ్ళుగా మార్పేలేదని ఇది సుఖసూచకం కాదని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు పాఠశాలల తరగతులలో విద్యాబోధన వైపుకే తమ దృష్టిని కేంద్రీకరించాలని శ్రీ శ్రీమాలి కోరారు.

### వేతన పునఃపరిశీలన సంఘం ఏర్పాటుపై భిన్నాభిప్రాయాలు

చర్చ సందర్భంలో ప్రస్తావించబడిన వేతన పునఃపరిశీలన సంఘం ఏర్పాటు జేసే ప్రతిపాదనపట్ల కొందరు భిన్నాభిప్రాయాలను వ్యక్తపరిచారు.

ఉపాధ్యాయుల కనీస వేతనాలను నిర్ణయించే నిమిత్తం అఖిల భారత ప్రాతిపదికపై వేతన పునఃపరిశీలన సంఘాన్ని నియమించాలని మాలింగరాయడింది.

ఉపాధ్యాయుల వేతనాలను పెంచిన పక్షంలో అదనపు వ్యయభారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించగలదని పు ఉణాండదని దాదాపు అన్ని రాష్ట్రాల విద్యా మంత్రులు తెలియజేశారు.

ఈ పునఃపరిశీలన సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదనను విడిచిపెట్టకుండానే, మరొక పక్క ఈ సమస్యపై కేంద్ర ప్రభుత్వం ప్లానింగ్ కమిషన్, రాష్ట్ర ప్రభుత్వాలతో జాగ్రత్తగా పరిశీలించడం కూడా అవసరమేనని శ్రీమాలి వాక్రుచ్చారు.

ఇటువంటి సంఘాన్ని నియమించడానికి ముందు, లభ్యంకాగల ఆర్థిక వనరుల విషయమై పరిశీలించవలసివున్నదన్నారు.

రాష్ట్రాల విద్యా మంత్రులు ఈ సమావేశం చేసిన సిఫార్సులు అమలు జరుగుతున్న తీరుపై పునః పరిశీలన జరిపే నిమిత్తం అఖిల మహాసభ కొకసారి సమావేశం కావాలని కమిటీ తీర్మానించింది.

ఇతర రాష్ట్రాలవలె ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంకూడా మూడేళ్ళ డిగ్రీ కోర్సును ప్రవేశపెట్టాలని కేంద్ర మంత్రి సూచించారు.

### ప్రాథమిక విద్యా ప్రమాణాల అభివృద్ధి

ప్రాథమిక విద్యా ప్రమాణాలను మెరుగుపరచే నిమిత్తం ప్రతి రాష్ట్రంలోను విద్యా సంస్థను ఏర్పాటుచేయాలని భారత ప్రభుత్వం నిశ్చయించింది.

కేంద్ర విద్యా సలహా సంఘం సమావేశంలో విద్యా మంత్రి డాక్టర్ శ్రీమాలి పైవిషయాన్ని ప్రకటించారు.

ఈ ప్రాథమిక విద్యాభివృద్ధి సంస్థల నిర్వహణ వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా భరించగలదని ఆయన చెప్పారు.

అయితే ఈ సంస్థకాన్ని నాల్గవ ప్రణాళికలో రాష్ట్రాలకు అప్పగించగలరని, అయినప్పటికి రాష్ట్రాలకు కేంద్రం చేయదగు ఆర్థిక సహాయం విషయమై అప్పుడు పరిశీలించ గలరని ఆయన తెలియజేశారు.

ప్రాథమిక విద్యా సమస్యలపై పరిశోధనలు జరపడమూ, పాఠ్యపుస్తకాలను స్కూళ్ళకు అమర్చడమైన పాఠ్యగ్రంథాలను ఎన్నిక చేయడము, ఈ సంస్థ నిర్వహించే ప్రధాన కార్యక్రమాలని శ్రీమాలి వివరించారు.

### విద్యా ప్రణాళికల పునఃపరిశీలన

విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న కారణంగా ఆర్థిక వనరులను హెచ్చించే విషయమై విద్యాప్రణాళికలను పునఃపరిశీలించాలని సమావేశం సిఫార్సుచేసింది.

విద్యార్థులను అదనంగా చేర్చుకొనడం వల్లను విద్యాప్రమాణాలను కాపాడేనిమిత్తం రాష్ట్ర ప్రణాళికలతో నిమిత్తం లేకుండా కేంద్ర ప్రభుత్వమే ఆర్థిక వనరులను సమకూర్చుకొనాలని సమావేశంలో సూచించారు.

రాష్ట్ర విద్యా ప్రణాళికలకు కేటాయించిన మొత్తాలలో కోతపెట్టిన కారణంగా విద్యాపథకాలకు కొంత అంతరాయం కలిగినదని ఈ లోటును భర్తీచేయడానికి ప్లానింగ్ కమిషన్ వచ్చే మూడేళ్ళకుగాను 10 కోట్ల రూపాయలను సహాయం చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించినట్టు డాక్టర్ శ్రీమాలి తెలియచేశారు. ఈ సహాయ పథకాన్ని కేంద్ర ప్రభుత్వమే అమలుజరుపుతుందని చెప్పారు.

### విద్యార్థుల వినోద యాత్రలకు కేంద్రం సహాయం

విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వినోద యాత్ర జరిపినప్పుడు, వారి నిర్వహణ వ్యయాన్ని కేంద్ర విద్యామంత్రిత్వ శాఖవారే భరించాలని. ఈ యాత్రలు వివిధ రాష్ట్రాల విద్యార్థుల మధ్య భావ సమైక్యాన్ని పెంపొందించడంలో తోడ్పడగలవని మధ్యప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ బి. ఎ. మండ్లాయ్ సూచించారు.

విద్యార్థులకు ఋణ సహాయంద్వారా స్కాలర్‌షిప్పులను మంజూరు చేసే పథకాన్ని ఈ విద్యా సంవత్సరంనుంచి అమలు జరపడంవల్ల విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగావున్నదని ఆయన ప్రకటించారు.

### రాష్ట్రపతి, ప్రధాని నెహ్రూల శుభాకాంక్షలు

కేంద్ర విద్యా సలహా సంఘం 30 వ సమావేశానికి రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ప్రధాని నెహ్రూ ప్రభృతులు తమ శుభాకాంక్షలు తెలియజేస్తూ సందేశాలు పంపారు.

---

రామనాథపురం, మే 7—ఒంగోలు తాలూకా రామనాథపురం గ్రామంలో 8వ తేదీన శ్రీ నాగభైరవ కోటేశ్వరరావు రచించిన గేయ కావ్యం "రంగా జమ్మ" శ్రీ ఆవూ గోపాలకృష్ణమూర్తి ఆధ్యక్షతన సభ నటలు శ్రీ జగ్గయ్యగారికి అంకిత మివ్వబడుతుంది.

శ్రీ గుమ్మడి వెంకటేశ్వరరావు కావ్యావిష్కరణము కావిస్తారు.

## నూస్కోలో శ్రీ హుమయూన్ కబీర్

### సోవియెట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రితో చర్చలు

మాస్కో, మే 7—

భారత శాస్త్రీయ పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రి శ్రీ హుమయూన్ కబీర్ నిన్న ఇక్కడ సోవియెట్ హైయర్, ప్రత్యేక సెకండరీ ఎడ్యుకేషన్ మంత్రి శ్రీ వ్యాచెస్లావ్ యెల్యూటిన్‌తో ఉభయదేశాల ఉన్నత విద్యాన్నతుల మధ్య సంబంధాలను అభివృద్ధిపరచే విషయమై చర్చలు జరిపారు.

శ్రీ హుమయూన్ కబీర్ సోవియెట్ సాంస్కృతిక సంబంధాల కేంద్ర సంఘం ఆహ్వానాన్ని పురస్కరించుకొని ప్రస్తుతం రష్యాలో పర్యటిస్తున్నారు.

శ్రీ కబీర్ సోవియెట్ సాంస్కృతిక వ్యవహారాల మంత్రిణి శ్రీమతి ఫుర్ట్సేవాను కలుసుకొని 1963-64 సోవియెట్ - ఇండియన్ సాంస్కృతిక సహకార కార్యక్రమానికి సంబంధించిన అంశాలనుగురించి చర్చించారని టాస్ వార్తాసంస్థ తెలియజేసింది.

## మధ్యప్రదేశ్ ఉపఎన్నికలో పి. ఎస్. పి. అభ్యర్థి గెలుపు

భోపాల్, మే 7—మధ్యప్రదేశ్ విధాన సభకు బాలోదబజార్ నియోజక వర్గం నుంచి జరిగిన ఉపఎన్నికలో ప్రజా సోషలిస్టుపార్టీ అభ్యర్థి శ్రీ బ్రిజ్‌లాల్‌వర్మ ఎన్నికైనట్లు నిన్న ప్రకటించారు. ఆయన 1,761 వోట్ల మెజారిటీతో కాంగ్రెసు అభ్యర్థిని ఓడించారు.

## నెహ్రూ ప్రకటన

[1 వ పేజీ తరువాయి]

"ఏప్రిల్ మూడవ తేదీన చైనా ప్రభుత్వానికి మనము పంపిన లేఖలో నిర్మాణాత్మకమైన సూచనలు చేశాము. అప్పుడు పంపిన లేఖ ప్రతిని సభముందు వుంచుతున్నాను. ఈ లేఖకు పెకింగ్‌నుంచి ఇప్పటివరకు ఎట్టి సమాధానమూ రాలేదు.

"చైనా వైఖరిపై అలీ నవీ అంతనాను ఏ ఏప్రిల్ 20 వ తేదీన ప్రధాని చౌ-ఎన్-లైనాకు పంపిన లేఖ ప్రతుపరచింది. ఈలేఖకు నేను ఈ నెల 1 వ తేదీన సమాధానమిచ్చాను. ఈ లేఖల ప్రతులనుకూడా సభవారికి సమర్పిస్తున్నాను.

గత అక్టోబర్ అనుభవం దృష్ట్యా కొంతలో ప్రతిపాదనలపై చైనా తన మొండి వైఖరిని కొనసాగించడం దృష్ట్యా, నిరంతరం ఇండియాపై వ్యతిరేక ప్రచారం చేస్తున్న దృష్ట్యా మనము ఎట్టి అవాంఛనీయమైన సంఘటనలకైనా సిద్ధంగా వుండాలి. చైనా మరొకసారి దండయాత్ర చేసిన పక్షంలో దాన్ని ప్రతిఘటించడానికి తగినట్టుగా మన రక్షణ బలాన్ని పెంపొందించుకోవాలి. ఇది మనకు అత్యంత ప్రధానమైన సమస్య. మనము దృఢ సంకల్పంతో ఈ కృషిని కొనసాగించాలి.

## శ్రీ టి. టి. కృష్ణమాచారి త్వరలో అమెరికా పయనం

కొద్ది రోజులలో ఆర్థిక రక్షణ సమన్వయ శాఖ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి అమెరికా, కెనడా, బ్రిటన్‌లను సందర్శించగలరని శ్రీ నెహ్రూ వెల్లడించారు.

# జార్డన్ మైదానంలో మితవాద సేనల సమీకరణ: పశ్చిమ రాజ్యాల దౌత్య వర్గాల వెల్లడి

లియన్‌టియన్, మే 7—

లావోస్ మితవాద పక్ష ప్రధాని జనరల్ పూమినోసవాన్ మరికొన్ని సేనలను జార్డన్ మైదానంలో సమీకరిస్తున్నారని పశ్చిమ రాజ్యాల సైనిక వర్గాలవారు వెల్లడించారు.

జార్డన్ మైదానంలో అతివాద పక్షమైన పాథెట్‌లావో, తటస్థవర్గ సేనల మధ్య ఇటీవల పోరాటం జరిగింది.

పాథెట్‌లావో సేనలు బాన్‌బాన్ దగ్గిర కొన్ని గ్రామాలనుంచి తటస్థ సేనలను తరిమివేశాయి. ఆ గ్రామాలను తిరిగి స్వాధీన పరచుకొనడానికి మితవాద సేనలతో కలసి తటస్థ వర్గ సేనలు సమాయత్తమౌతున్నాయని ఈ వర్గాలవారు వెల్లడించారు. అయితే ఇంతవరకు అక్కడ తిరిగి పోరాటం జరిగినట్టు వార్తలు చేరలేదు.

అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి చెందిన రెండు హెలికాప్టర్ విమానాలను పాథెట్ లావో సేనలు కూల్చివేయడం ప్రధాని సౌవన్న ఫౌమాకు దిగ్భ్రాంతి కలిగించిందని ఆయన సన్నిహిత వర్గాలవారు పేర్కొన్నారు. లావోస్ ప్రధాని తిరిగి తర్చలు జరపడానికి బాంగ్‌కాక్ వచ్చే మాతినలు లేవని ఆ వర్గాలవారు పేర్కొన్నారు.

### లావోస్ సమస్య పరిష్కారానికి పాథెట్‌లావో ప్రతిపాదనలు

లావోస్ సంక్షోభం పరిష్కారానికి పాథెట్ లావో వర్గం వారు ప్రధాని సౌవన్న ఫౌమాకు కొన్ని సూచనలు చేశారని "వాయిస్ ఆఫ్ లావోస్" పేర్న తెలియజేసిందని సదరు వార్తా సంస్థ ప్రకటించింది. ఈ రేడియో పాథెట్‌లావో వర్గాల ఆధీనంలో వుంది.

జార్డన్ మైదానంనుంచి అంతర్జాతీయ పర్యవేక్షక సంఘాన్ని ఉపసంహరించుకొనాలని, వియన్‌టియన్‌లో తటస్థ, పాథెట్‌లావో, మితవాద వర్గాలతో కూడిన మిశ్రమ పోలీసు దళాన్ని ఏర్పాటు చేయాలని పాథెట్‌లావో వర్గం సూచించింది.

బాంగ్ బేలో గత వారంలో జరిగిన చర్చలలో ఈ ప్రతిపాదనలను ప్రిన్స్ సుఫానోవాంగ్ ప్రధాని సౌవన్న ఫౌమాకు సూచించారు.

రాజకీయ హత్యలకు అమెరికా, దాని బంట కుక్కలను అరికట్టాలనికూడా పాథెట్‌లావో సూచించింది

మంత్రులు, అధికారుల భద్రతకు మూడు వర్గాలవారు-తటస్థ, పాథెట్‌లావో, మితవాద-అదనంగా ఒకొక్క సైనిక పటాలాన్ని వియన్‌టియన్ పంపాలని పాథెట్‌లావో సూచించింది.

త్రైపాక్షిక పాలనను తిరిగి నెలకొల్పాలని కూడా పాథెట్‌లావో విజ్ఞప్తి చేసింది.

జియాంగ్-ఖువాంగ్‌తో పూమినోసవాన్, భాయిలెండ్ సేనలను ఉపసంహరించుకోవాలని పాథెట్‌లావో సూచించింది.

ఈ ప్రతిపాదనలను ప్రిన్స్ సౌవన్న ఫౌమా వియన్‌టియన్ తీసుకొని వెళ్ళారని, తత్పశ్చాత్ వాటికి సమాధానాలు పంపగలనని హామీ ఇచ్చారని ఆ రేడియో వెల్లడించింది.

పాథెట్‌లావో వర్గం వారు ఇంకా ఈ క్రింది సూచనలు చేశారు.

"కాంగ్రీ, తదితర అభివృద్ధి పరోధకులు తటస్థ, పాథెట్‌లావో వర్గాల సేనలపై దాడులను నిలిపివేయాలి"

"కర్నల్ ఖాన్, లెఫ్టినెంట్ కర్నల్ సి, తదితర ఉద్యోగులను విడుదల చేయాలి."

"ప్రభుత్వోద్యోగులకు, సైనికులకు వారి వేతనాలను చెల్లించాలి."

### అమెరికా విదేశాంగశాఖ నిరసన

లావోస్‌లో గత శుక్రవారంనాడు పాథెట్‌లావో సేనలు అంతర్జాతీయ పర్యవేక్షక సంఘానికి చెందిన రెండు హెలికాప్టర్లను కూల్చివేయడం "అటవిక చర్య" అని అమెరికా విదేశాంగ శాఖ విమర్శించింది.

లావోస్ ప్రధాని ప్రిన్స్ సౌవన్న ఫౌమా పేర్కొన్నట్టు పాథెట్ లావో సేనలు మాత్రమే ఆ హెలికాప్టర్లను కూల్చివేయగలవని ఆ శాఖ పేర్కొన్నది.

## టోగో ప్రెసిడెంట్‌గా శ్రీ గ్రనిట్స్కి ఎన్నిక

టోగో, మే 7—మొన్న జరిగిన జనరల్ ఎన్నికలలో టోగో ప్రెసిడెంట్‌గా శ్రీ విక్టోరిన్ గ్రనిట్స్కి ఎన్నికైనారు.

కిందటి జనవరిలో సైనిక విప్లవం జరిగి నప్పటినుంచి తాత్కాలిక అధ్యక్షుడుగా వున్న శ్రీ గ్రనిట్స్కి ప్రస్తుత మంత్రి వర్గంతో సంప్రతింపులు జరిపిన పిమ్మట కొత్త నవదీ స్వీకారం చేస్తారు.

కొత్తగా ఎన్నుకొన్న జాతీయ అసెంబ్లీ ప్రథమ సమావేశం మే 14 వ తేదీన జరుగుతుంది.

---

క్రిస్టియన్ ప్రేస్ యూనియన్‌ల అంతర్జాతీయ సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఆగస్టు వనసైన్‌బెర్గ్‌కు మే 8వ తేదీన మాట్లాడుతూ, ఇటీవల తమ కార్యవర్గం హవానాలో సమావేశమైనప్పుడు ఇండియాపై చైనా దురాక్రమణను విరసించినట్టు తెలియజేశారని కలకత్తా వార్త.

# డొమినికన్ రిపబ్లిక్ దురాక్రమణ చర్యలు

## పరిశీలించడానికి భద్రతా సంఘం సమావేశం కావాలని హైటి అభ్యర్థన

న్యూయార్క్, మే 7—

డొమినికన్ రిపబ్లిక్‌తో తన సంబంధాలలో ఏర్పడిన ఉద్రిక్త పరిస్థితులను గురించి పరిశీలించడానికి భద్రతా సంఘం సమావేశం కావాలని హైటి కోరినట్టు ఐకరాజ్య సమితి వెల్లడించింది.

ఈ అభ్యర్థనను భద్రతాసంఘం అధ్యక్షుడు రోజర్ సెడౌక్స్ (ఫ్రాన్సు) కు పంపారు. ఆయన భద్రతాసంఘం సమావేశం తేదీనిగురించి సంప్రతింపులుజరుపుతున్నారు.

హైటి విదేశాంగ మంత్రి చార్లెస్ ఈ వర్తమానాన్ని మొన్నటి తేదీతో ఒక టెలిగ్రాంద్వారా భద్రతాసంఘానికి తెలియజేశారు.

హైటి, డొమినికన్ రిపబ్లిక్‌ల మధ్య ఏర్పడిన ప్రమాదకరమైన పరిస్థితిని గురించి పరిశీలించడానికి 11 రాజ్యాల భద్రతా సంఘం అత్యవసర సమావేశం జరపాలని హైటి విదేశాంగ మంత్రి కోరారు. ఈ దేశాల మధ్య సంబంధాలు యుద్ధం ప్రజ్వరిల్లేదశకు చేరినవని ఆయన అన్నారు.

డొమినికన్ రిపబ్లిక్ దురాక్రమణ చర్యలు, తమ దేశ వ్యవహారాలతో లోక్యం అంతర్జాతీయ శాంతి భద్రతలను ప్రమాదకారిగా పరిణమిస్తున్నదని ఆయన ఒక వర్తమానంలో పేర్కొన్నారు.

డొమినికన్ దురాక్రమణ, హైటి సార్వభౌమాధికారాన్ని, దేశ సమగ్రతను భంగకరంగా వున్నదని హైటి విదేశాంగ మంత్రి విమర్శించారు.

ఈ అభ్యర్థనను భద్రతాసంఘం అధ్యక్షుడు రోజర్ సెడౌక్స్ (ఫ్రాన్సు) కు పంపారు. ఆయన భద్రతాసంఘం సమావేశం తేదీనిగురించి సంప్రతింపులుజరుపుతున్నారు.

హైటి విదేశాంగ మంత్రి చార్లెస్ ఈ వర్తమానాన్ని మొన్నటి తేదీతో ఒక టెలిగ్రాంద్వారా భద్రతాసంఘానికి తెలియజేశారు.

హైటి, డొమినికన్ రిపబ్లిక్‌ల మధ్య ఏర్పడిన ప్రమాదకరమైన పరిస్థితిని గురించి పరిశీలించడానికి 11 రాజ్యాల భద్రతా సంఘం అత్యవసర సమావేశం జరపాలని హైటి విదేశాంగ మంత్రి కోరారు. ఈ దేశాల మధ్య సంబంధాలు యుద్ధం ప్రజ్వరిల్లేదశకు చేరినవని ఆయన అన్నారు.

డొమినికన్ రిపబ్లిక్ దురాక్రమణ చర్యలు, తమ దేశ వ్యవహారాలతో లోక్యం అంతర్జాతీయ శాంతి భద్రతలను ప్రమాదకారిగా పరిణమిస్తున్నదని ఆయన ఒక వర్తమానంలో పేర్కొన్నారు.

డొమినికన్ దురాక్రమణ, హైటి సార్వభౌమాధికారాన్ని, దేశ సమగ్రతను భంగకరంగా వున్నదని హైటి విదేశాంగ మంత్రి విమర్శించారు.

## "బలప్రయోగానికి సిద్ధం కారాదు"

### హైటి, డొమినికన్‌లకు అమెరికా రాజ్యాల సంస్థ విజ్ఞప్తి

వాషింగ్టన్, మే 7—విభేదాల పరిష్కారానికై బలప్రయోగానికి ఉద్యమించరాదని హైటి, డొమినికన్ రిపబ్లిక్‌ల ప్రెసిడెంటులకు అమెరికన్ రాజ్యాల సంస్థ అధ్యక్షుడు నిన్న విజ్ఞప్తిచేశారు.

హైటియన్ రిపబ్లిక్ ప్రభుత్వాల మధ్య విభేదాల పరిష్కారానికై తగు మార్గాన్ని కనుగొనడానికి అమెరికన్ రాజ్యాల సమ్మేళన సమావేశం జరగనున్నదని కూడా ఆయన ఉభయ దేశాల అధ్యక్షులకు పంపిన టెలిగ్రాంలో తెలియజేశారు.

అమెరికన్ రాజ్యాల సంస్థ ప్రజాస్వామ్యతలను నిర్మూలించరాదని కూడా ఆయన ఉభయ దేశాల అధ్యక్షులను కోరాడు.

# జనవాక్యం

### తెలుగు సినిమాలకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతులు

ప్రభుత్వానికి మంచి ఆదాయం వచ్చే పరిశ్రమలలో సినీ పరిశ

# దాల్మియా-జైన్ కంపెనీల వ్యవహారాలు

## సమగ్రమైన దర్యాప్తు అవసరమని ప్రభుత్వానికి దప్తారీ-శాస్త్రి కమిటీ సిఫారసు

న్యూఢిల్లీ, మే 7—

దాల్మియా-జైన్ కేసును గురించి న్యాయ స్థానంలో విచారణ జరిపే ముందుగా మరొకసారి ఆ కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తును నిర్వహించాలని, వివియన్ బోస్ కమిషన్ నివేదికను పరిశీలించిన దప్తారీ, శాస్త్రి సంఘం సిఫారసు చేసింది.

వివియన్ బోస్ కమిషన్ సూచించిన వ్యక్తులవద్దనుంచి నిధులను రాబట్టుకొనడానికి క్రిమినల్ కోర్టులోగాని, ప్రభుత్వ కార్య ద్వారాగాని తమకు విధించడానికి కమిషన్ దర్యాప్తుకు ప్రాతిపదిక అయిన వివిధ విషయాలు, సంఘటనలు యెంత వరకు తోడ్పడగలవన్న విషయాన్ని పరిశీలించి డమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు.

ఈ లక్ష్యంలో శ్రీరామకృష్ణ దాల్మియా, శ్రీశాంతిప్రసాద్ జైన్, శ్రీజె.దాల్మియాలు తమ దృష్టికి వచ్చారని, వారు పేర్కొన్నారు.

శ్రీ రామకృష్ణదాల్మియా నాయకుడని, 1949 వరకు శాంతి ప్రసాద్ జైన్, జె దాల్మియాల ద్వారా ఆయన కంపెనీల వ్యవహారాలను నిర్వహించారని, ఆ తర్వాత తమ్మే డైరెక్టరు, అనుకూలురైన ఉద్యోగుల సాయంలో వాటిని నిర్వహిస్తూ వచ్చారని వారు తెలిపారు.

భారత్ ఇన్సూరెన్సు కంపెనీ నిధులను దుర్వినియోగం చేసినందుకు శ్రీ రామకృష్ణ దాల్మియా ప్రస్తుతం శిక్షను అనుభవిస్తున్నారని, ఆయనపై తిరిగి శేసును మోపడంవల్ల ఏదైనా ప్రయోజనం ఒనగూడగలదన్న విషయాన్ని పరిశీలన జరపవలసి వుందని వారు వివరించారు.

బోస్ కమిషన్‌కు అసలు డాక్యుమెంట్లు లభించలేదని, కాతా పుస్తకాలు నాశనం చేయబడినవని, న్యాయస్థానం రీత్యా విచారణ జరపడానికి ఇవి చాలా అవసరమని వీరు తెలియజేశారు.

దాల్మియా సిమెంట్, పేపర్ మార్కెటింగ్ కంపెనీతో వాటాల విషయంలో కృత్రిమమైన నష్టాలు చూపబడినవన్న కమిషన్ వ్యాఖ్యానగురించి శ్రీ దప్తారీ, శ్రీ శాస్త్రిగార్లు ప్రస్తావిస్తూ, అధ్యాయం వన్నుంచి ఎగవేతకు ఇవి ఉద్దేశింపబడినవని, కొన్ని క్రయ విక్రయాలు శ్రీ శాంతిప్రసాద్ జైన్ పేరిట జరపబడినవని పేర్కొన్నారు.

దాల్మియా-జైన్ వైమానిక సంస్థ ఇతర కంపెనీలలో పెట్టుబడి పెట్టేముందు కేంద్ర ప్రభుత్వం అనుమతిని పొందినది, లేదిక బోస్ కమిషన్ నివేదికలో పేర్కొనడం లేదని వారు తెలియజేశారు.

క్రిమినల్ నేరం జరిగినదా లేదా అన్న విషయాన్ని గురించి తర్పించే ముందు చూపిస్తే ఒక దర్యాప్తును నిర్వహించ వలసి వుందని వారు అన్నారు.

రామకృష్ణ దాల్మియా ఎన్నడూ తనకు ధానుగా కాగితంపై కలం పెట్టలేదని, తాను శెర్వెనుకనే వుండి డమ్మీ డైరెక్టర్ల ద్వారా, అనుకూలురైన ఉద్యోగుల ద్వారా కార్యాన్ని అంతా నిర్వహించాడని అందువల్ల తనది విషయంలో సాక్ష్యం లభించడం చాలా కష్టమని వారు వివరించారు.

### లోకసభలో శ్రీ కనుంగో వివరణ

వివియన్ బోస్ కమిషన్, దప్తారీ-శాస్త్రి సంఘం చేసిన వివిధ సిఫారసులపై ప్రభుత్వం తగు చర్యను తీసుకొంటున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ కిత్మానంద కనుంగో నిన్న లోకసభలో చెప్పారు.

దాల్మియా-జైన్ కంపెనీల వ్యవహారాలను గురించి దర్యాప్తు జరపడానికి వివియన్ బోస్ కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి దారితీసిన పరిస్థితులను ఆయన వివరించారు.

బోస్ కమిషన్ పేర్కొన్నవాటిలో పది కేసుల విషయంలో లభించిన సాక్ష్యంవల్ల వాటికి సంబంధించిన వ్యక్తులపై చర్య తీసికొనడానికి అవకాశం వున్నదని దప్తారీ కమిటి సూచించినదని ఆయన అన్నారు.

ఏదైనా న్యాయసంబంధమైన చర్యను తీసికొనేముందు మరికొంత దర్యాప్తును జరపాలని కూడా ఈకమిటి సిఫారసు చేసినదని, ఈ సిఫారసుల మేరకు ప్రభుత్వం అవసరమైన చర్యలను తీసికొంటున్నదని ఆయన తెలియజేశారు

కంపెనీల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని, చర్చిన నిర్యాదులవల్ల అయిదు కంపెనీల వ్యవహారాలను గురించి దర్యాప్తు జరపవలసిందిగా ప్రభుత్వం ఉత్తరువు చేసినదని దర్యాప్తులోనికి వచ్చిన పది కంపెనీలలోని మరొక కంపెనీ వ్యవహారాలను గురించి కూడా పరిశీలన జరపాలని అదేశించామని ఆయన అన్నారు.

బోస్ కమిషన్ పేర్కొన్న అనేక తనకలన్నీ 1956 కంపెనీల చట్టంగా కంపెనీల అమలులో వున్నప్పుడు జరిగిన వన్న విషయాన్ని సత్యాలు గుర్తించు కొనాలని ఆయన చెప్పారు.

బ్రిటన్‌లోని జాయింట్ స్టాక్ కంపెనీల వ్యవహారాలను గురించి పరిశీలన జరిపిన జెంకిన్స్ కమిటీ సిఫారసులను ఇండియాలోని కంపెనీల వ్యవహారాలనుగురించి దర్యాప్తు జరిపిన వివియన్ బోస్ కమిషన్ సిఫారసులను, వాటిపై దప్తారీ, శాస్త్రి వివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వారు సూచించిన మేరకు వీలయినంత త్వరలో కంపెనీల చట్టానికి సవరణ తీసికొరాగలమని ఆయన అన్నారు.

ఆ తర్వాత జరిగిన చర్చలో కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ హోమీదాజీ మాట్లాడుతూ ఆదాయం వన్ను చట్టంలోని లోపాలను తొలగించడానికి, కంపెనీ వ్యవహారాల నిర్వహణను దృఢతరం చేయడానికి ప్రభుత్వం వెంటనే తగు చర్యలను తీసికొనాలని కోరారు.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఆర్. జి. దూబే ప్రసంగిస్తూ, దేశంలో గుత్త పెట్టుబడిదారి విధానం వ్యాప్తిని అరికట్టడానికి ప్రభుత్వం పూనుకొనాలని విజ్ఞప్తి చేశారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ కృష్ణపాల్ సింగ్ మాట్లాడుతూ బోస్ కమిషన్ నివేదికలో పేర్కొన్న వ్యక్తులు తమ తమ వాదనను తెలియజేయడానికి అవకాశం యివ్వాలని సూచించారు.

# ఏషియాటిక్, రూబీ భీమా కంపెనీల వ్యవహారాలు

## దర్యాప్తుకు సంబంధించిన డాక్యుమెంట్లు లోకసభకు సమర్పణ

న్యూఢిల్లీ, మే 7—ఏషియాటిక్, రూబీ భీమా కంపెనీల వ్యవహారాలపై దర్యాప్తుకు సంబంధించిన డాక్యుమెంట్లను, దానిపై అప్పటి అడిషనల్ సోలిసిటర్ - జనరల్ శ్రీ హెచ్. ఎన్. సన్యాల్ అభిప్రాయాన్ని అర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ బలిరామ్ భగత్ నిన్న లోకసభకు సమర్పించారు.

ఈ రెండు భీమా కంపెనీలను గురించి నుపిశితంగా విమర్శించిన అడిటర్ల వివేదికలను కూడా సభకు సమర్పించాలని శ్రీ హోమీ దాజీ కోరగా, ప్రస్తుతం సభవారి ముందుంచిన డాక్యుమెంట్లలో అడిటర్ల వివేదికల సారాంశం కూడా వున్నదని శ్రీ భగత్ చెప్పారు.

వీరిద్దరి సంభాషణలో ప్రధాని నెహ్రూ జోక్యం కలిగించుకొని అడిటర్ల వివేదికను వెంటనేసభకు అందజేయడం చాలా కష్టమైన పనిఅని, అంతేకాకుండా శ్రీ దాజీ ఈ వివేదికలోని కొంత భాగాన్ని సమర్పించడంవల్ల, సోలిసిటర్-జనరల్ అభిప్రాయాన్ని, చార్జీలను, ప్రభుత్వ డైరెక్టర్ల వివేదికలను సభకు అందజేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుందని చెప్పారు.

న్యూఏషియాటిక్ భీమా కంపెనీకి 1959 డిసెంబర్ అయిదవ తేదీన రూబీ భీమా కంపెనీకి 1960 జులై 30వ తేదీన ప్రభుత్వం తన "ఛార్జీల"ను పంపినది.

న్యూఏషియాటిక్ కంపెనీ వ్యవహారాలపై అడిషనల్ సోలిసిటర్ జనరల్ తనఅభిప్రాయాన్ని తెలియజేస్తూ కంపెనీపైగాని, డైరెక్టర్లపైగాని కేసుపెట్టడానికి తగిన ఆధారాలు లేవని అన్నారు.

ఉద్యోగుల విషయంలో కంపెనీ తగు చర్య తీసుకున్నదని తాను అభిప్రాయపడుతున్నానని ఆయన తన వివేదికలో తెలియజేశారు.

రూబీ కంపెనీపై మరికొంత చర్యను తీసికొనడం సమంజసంకాదని ఆయన అన్నారు

# ఎగుమతి వస్తువుల నాణ్యం

## కంట్రోలుకు సంబంధించిన బిల్లుకు లోకసభ సమ్మతి

న్యూఢిల్లీ, మే 7— ఇండియానుంచి ఎగుమతిఅయ్యే సరకుల నాణ్యం కంట్రోలుకు, వాటిని ఎగుమతిచేసే పరిశీలన జరపడానికి అవకాశం కలిగించే బిల్లును లోకసభ మొన్న ఆమోదించింది.

అంతకుముందు బిల్లుపై జరిగిన చర్చకు అంతర్జాతీయ వాణిజ్య శాఖ మంత్రి శ్రీ మనూభాయ్ షా సమాధానమిస్తూ, వివిధ వస్తువుల నాణ్యాన్ని కంట్రోల్ చేసే నిమిత్తం మూడువందల పరిశోధనాలయాలను నెలకొల్పడానికి ప్రభుత్వం సంకల్పించినదని చెప్పారు.

ఇండియానుంచి ఎగుమతిఅయ్యే పదివేల రకాల వస్తువులలో ఏడువందలు మాత్రమే ముఖ్యమయినవిగా వుంటున్నవని, అందువల్ల వస్తువుల నాణ్యతవల్ల మనం శ్రద్ధవహించడం అవసరమని ఆయన అన్నారు.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ డీన్‌రస్క్ మొన్న మూడవ తేదీన న్యూఢిల్లీలో ప్రధాని నెహ్రూను కలుసుకొన్నప్పటి దృశ్యం

# ఇండియాకు అమెరికా సైనిక సహాయం

## కరాచీకి హానికరం కాబోదని పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్‌కు కెనెడీ హామీ

వాషింగ్టన్, మే 7—

ఇండియాకు అమెరికా సైనిక సహాయం చేస్తున్న ఫలితంగా పాకిస్తాన్‌కు ఎట్టి హాని వుండబోదని ప్రెసిడెంట్ కెనెడీ తనకు హామీ నిచ్చినట్టు పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ తమిజుద్దీన్‌ఖాన్ నిన్న ఇక్కడ చెప్పారు.

శ్రీ తమిజుద్దీన్ నిన్న వైట్‌హౌస్‌లో ప్రెసిడెంట్ కెనెడీని కలుసుకొన్న తర్వాత పత్రికల వారితో మాట్లాడుతూ ఇలా అన్నారు:

"పాకిస్తాన్‌కు సహాయం చేయడంలో ప్రెసిడెంట్ కెనెడీ ఆతురత చెందుతున్నారని నేను గ్రహించాను. ఇండియాకు సైనిక సహాయం చేయడంవల్ల పాకిస్తాన్‌కు ఎట్టి హాని వుండకుండా ఆయన జాగ్రత్త తీసుకొంటున్నారని కూడా నేను భావిస్తున్నాను."

గత అక్టోబర్‌లో ఇండియా ఉత్తర సరిహద్దులపై చైనావారు దాడిచేసినప్పటినుంచి అమెరికా, తదితర దేశాలు ఇండియాకు సైనిక సహాయం అందజేస్తున్నవి.

కెనెడీతో మీరు జరిపిన సంభాషణలవల్ల గట్టి హామీ పొందినట్టు భావిస్తున్నారా అని ప్రశ్నించగా "పాకిస్తాన్‌కు కీడు వాటిల్లబోదన్న అమెరికా హామీలపట్ల మాకు సంపూర్ణ విశ్వాసంవుంది. అయితే అమెరికా అనువరిస్తున్నవిధానాలు మాకు సంబంధించినంతవరకు ప్రమాదానికి దారితీయగలవని మేము భావిస్తున్నాము," అని పాక్ నేషనల్ అసెంబ్లీ స్పీకర్ సమాధాన మిచ్చారు.

### ప్రెసిడెంట్ కెనెడీతో డీన్‌రస్క్ చర్చలు

ఆసియాలో తన పర్యటనను గురించి అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నిన్న కెనెడీని కలుసుకొని ఒక వివేదిక సమర్పించారు.

పాకిస్తాన్, ఇండియా, టర్కీ, ఇరాన్, యుగోస్లావియా దేశాలు సందర్శించి ఆయన మొన్నరాత్రి ఇక్కడకు వచ్చారు.

### అయూబ్ ఆక్రోశం

ఇండియాకు అమెరికా అందజేస్తున్న సైనిక సహాయాన్ని గురించి ఫిర్యాదుచేసే హక్కు తమకు చట్టరీత్యా కలదని ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ "యు. ఎస్. న్యూస్ అండ్ వర్ల్డ్ రిపోర్టు" అనే వారపత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

ఆ ఇంటర్వ్యూలో ప్రెసిడెంట్ అయూబ్ ఇంకా ఇలా అన్నారు:

"పశ్చిమ రాజ్యాలు - ప్రధానంగా అమెరికా ఇండియాకు అందజేస్తున్న సైనిక సహాయంవల్ల, భారత్‌లో ఇవ్వనున్న సహాయంవల్ల మా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇండియా సైనిక బలాన్ని పెంపొందించడానికి అమెరికా ఆతురత చెందుతున్నదన్న అభిప్రాయం మా ప్రజలలో ప్రబలంగా ఉంది.

"చైనాను ప్రతిఘటించడానికి ఇండియాను ఇప్పుడువున్న దానిలో అరవంతు సాయుధ దళాలుచాలు. సరిహద్దు సంఘర్షణలకు పూర్వం ఇండియాకు 11 డివిజనల సైన్యంవుంది. తర్వాత మరి ఆరు డివిజన్‌ల సేనలను పెంచారు. ఈ ఆరు డివిజన్‌లతో పశ్చిమ రాజ్యాల సైనికపామగ్రిని అమర్చారు. ఇండియా తన బలాలను ఇంకా అభివృద్ధి చేయాలని యోచిస్తున్నది. ఇదంతా పశ్చిమ దేశాల సహాయంపైనే ఆధారపడివుంది.

"సైనిక దృక్కోణం నుంచి ఈ సమస్యను పరిశీలిస్తే ఇండియా, చైనాల మధ్య సుదీర్ఘమైన 2,600 మైళ్ళ పొడవు సరిహద్దు వుంది ఈ సరిహద్దు ప్రదేశంలో అత్యంత క్లిష్టమైన పర్వతశ్రేణులప్రాంతం. చైనాను ప్రతిఘటించడానికి ఈ సరిహద్దులో ఇండియా ఏడు బ్రిగేడ్‌లకంటె ఎక్కువ సేనలను మోహరించకూడదని మా అంచనా. అది కూడా రవాణా మార్గాలను మెరుగుపరచివున్నపుడు మాత్రమే సాధ్యం. ఆ రవాణా మార్గాలను మెరుగుపరచడం ఇండియాకు మీరుచేసే సహాయంపై ఆధారపడివుంటుంది.

"ఈ పరిస్థితులను పరిశీలిస్తే మిగిలిన సేనలను ఎందుకు వినియోగిస్తారు అని ప్రశ్నించే హక్కు సహజంగా మా దేశ ప్రజలకు వుంటుంది.

"చైనా ఇండియాను ఆక్రమిస్తుందని చెప్పడం సైనికదృష్ట్యా అర్థంలేని విషయం. ఇండియా తన బలాన్ని చిన్న పొరుగు దేశాలపై ముఖ్యంగా పాకిస్తాన్‌పై వినియోగిస్తుందని మా ప్రజలు భయ సందేహాలు వెలిబుచ్చడం సహేతుకమే.

"మా ప్రజల హృదయాలలోవున్న ఈ భయ సందేహాలు, మానవ సహజమైనవి, న్యాయబద్ధమైనవి.

"మీరు (అమెరికన్‌లు) మా పరిస్థితులలో వున్నారని భావించండి. ఉదాహరణకు చిన్న దేశమైన క్యూబా సైనికంగా బలపడడం మీకు ఆందోళన కలిగించింది. అదేవిధంగా మీరు ఇండియాను సైనికంగా శక్తిమంతం చేయడం పాకిస్తాన్ భయాందోళనలకు దారి తీస్తున్నది. ఎందువలనంటే ఈ సేనలన్నింటినీ చైనాపై వినియోగించడం భౌతికంగా సాధ్యం కాదని మాకు తెలుసు కాబట్టి.

"ఈ విషయంలో ఫిర్యాదు చేయడానికి చట్టరీత్యా మాకు హక్కువుంది. ఇదంతా అమెరికాపై విద్రోహ భావంతో చెప్పుతున్నది కాదు. బాధతో, నిరాశతో మా ఆందోళన వెలిబుచ్చుకున్నాము.

"ఇండియాకు అవసరం వున్నా లేకపోయినా పరిస్థితులతో నిమిత్తం లేకుండా అమెరికా ప్రభుత్వం ఇండియాకు సైనిక సహాయం చేస్తున్నట్టు కానవస్తున్నది. అమెరికా ప్రభుత్వం అభిప్రాయం మాకు బోధపడడంలేదు."



రెడ్‌క్రాస్ సంస్థ శతవార్షికోత్సవాల సందర్భంలో భారత ప్రభుత్వం విడుదల చేస్తున్న 15 నయా పైసల తపాలా బిళ్ళ

# జనరల్ కౌల్

## జయంతి నౌకా సంస్థలో సలహాదారుని పదవికి ప్రభుత్వం అనుమతి

న్యూఢిల్లీ, మే 7—బోక్యోలో విజయంతి నౌకా సంస్థ చైర్మన్‌కు సీనియర్ సలహాదారుని పదవి స్వీకరించడానికి సిపాంతం మాజీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ కౌల్‌కు ప్రభుత్వం అనుమతించినట్టు రక్షణ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నిన్న లోకసభలో తెలియజేశారు.

శ్రీ డి.డి. మంత్రి, శ్రీ మహావీర త్యాగి మరి కొంతమంది సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధాన మిస్తూ తనకు సమాచారం అందినంతవరకు బోక్యో కంపెనీనుంచి శ్రీ కౌల్ ఆదాయం వన్ను లేకుండా సంవత్సరానికి 20 వేల డాలర్లు జీతం పొందగలరని తెలుస్తున్న దన్నారు.

జనరల్ కౌల్ ఉద్యోగం విషయంలో ప్రభుత్వానికి జోక్యం లేదని మంత్రి స్పష్టీకరించారు.

నేపాల్‌లో ఇటీవల జరిగిన చైనాదాడి సందర్భంలో భారత సైనికులకు సంభవించిన అవజయాలను పురస్కరించుకుని జనరల్ కౌల్‌పై ప్రస్తుతం విచారణ జరుగుతుండగా జయంతి నౌకా సంస్థలో ఉద్యోగాన్ని స్వీకరించడానికి ప్రభుత్వం అనుమతించి దేశాన్ని విడిచివెళ్ళడానికి అంగీకరించడానికిగల కారణ మేమిటని శ్రీ మంత్రి ప్రశ్నించారు.

ఏ నైతికాదికారిపైన విచారణ జరగడం లేదని అందుచేత జనరల్ కౌల్‌ను విదేశాలకు పంపవచ్చునా, లేదా అనే సమస్య ఉత్పన్నం కాలేదని రక్షణ మంత్రి వివరించారు.

నేపాల్‌లో సంభవించిన అవజయాల సమస్యపై సైనికంగా మొత్తంమీద జరుగుతున్న దర్యాప్తు అనీ, అంతేగాక, ఈ దర్యాప్తు సందర్భంలో ఒకవేళ జనరల్‌కౌల్ వుండాలనుకున్నప్పుడు అయన హాజరుకావడానికిగల కారణాలు లేవని శ్రీ చవాన్ అన్నారు.

జనరల్ కౌల్ పేరు పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగుల జాబితాలోనే వున్నదా అని, దర్యాప్తులో అయన సాక్ష్యం ముఖ్యం కాబట్టి దేశం విడిచివెళ్ళడానికి అంకలేమైనా విధించారా అని శ్రీ మంత్రి ప్రశ్నించారు.

రక్షణ మంత్రి: "అంకలుగాని, షరతులుగాని అవసరంలేదు."

శ్రీ హేమ బారువా: "నేపా పోరాటంలో సంభవించిన అవజయాలకు బాధ్యులైన వ్యక్తులపై విచారణ జరపడానికి ప్రభుత్వం నిశ్చయించినదా? లెఫ్టినెంట్ జనరల్ కౌల్ విదేశాలకు వెళ్ళడానికి ప్రభుత్వం ఎలా అంగీకరించింది?

దర్యాప్తు జరిగే సందర్భంలో జనరల్ కౌల్ దేశం కారనుకోవడానికి కారణాలు లేవని తాను అంతకముందు చేసిన ప్రకటనే రక్షణ మంత్రి పునరుద్ఘాటించారు.

# ప్రపంచ వాణిజ్యాభివృద్ధి సమస్యలు

## పరిశీలనకై జెనీవాలో సమితి నిపుణుల సంఘం సమావేశం

న్యూఢిల్లీ, మే 7— ప్రపంచ వాణిజ్య సమస్యలు, అభివృద్ధిపై జెనీవాలో ఈనెల 6వ తేదీనుంచి 17వ తేదీవరకు సమావేశమవుతున్న ఐక్యరాజ్య సమితి నిపుణుల సంఘంలో ఇండియా ప్రతినిధిగా ప్లానింగ్ కమిషన్ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఎస్. ఆర్. సేన్ పాల్గొంటున్నారు.

ఈ నిపుణుల సంఘంలో 11 సభ్య దేశాలకు చెందిన ప్రతినిధులు పాల్గొంటున్నారు ఈ ప్రతినిధులు అమెరికా, రష్యా, బ్రెజిల్, బ్రిటన్, చిలీ, రుమేనియా, డెన్మార్క్, నెదర్లాండ్స్, కెనడా, మారిటానియా దేశాలకు చెందినవారు.

ప్రస్తుతం పనిచేస్తున్న వాణిజ్య సంస్థలను పరిశీలించి అభివృద్ధి చెందడానికి వీలుగా తగు సూచనలు చేసే నిమిత్తం ఈ కమిటీ సమావేశమవుతున్నది

అంతర్జాతీయ వాణిజ్య సంస్థను ఏర్పాటు చేయాలని ఈ నిపుణుల సంఘం సిఫార్సు చేయవచ్చునని భావిస్తున్నారు.

# తృతీయ ప్రణాళిక మూడవఏడాది పథకాలు

## జయప్రదంగా నిర్వహించడానికి కావలసిన విదేశీ సాయం అభిస్తుందని శ్రీ రూ నా ప్రకటన

న్యూయార్క్, మే 7—

ఇండియా తృతీయ ప్రణాళిక మూడవ ఏడాది పథకాలను ప్రభుత్వం అమలు జరపగలదని, అది విదేశీ సహాయాన్ని చక్కగా వినియోగించుకొంటున్నదని "ఎయిడ్ ఇండియా క్లబ్" భావిస్తున్నట్టు భారత ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఎల్. కె. ఝా నిన్న ఇక్కడ చెప్పారు.

ఆయన ఒక పత్రికా గోష్ఠిలో ప్రసంగిస్తూ, గత రెండు సంవత్సరాలలో ఇచ్చిన విధంగానే ఈ ఏడాదికూడా పశ్చిమ రాజ్యాలు, ప్రపంచ బ్యాంకు తన సహాయాన్ని కొనసాగింప గలవని ఇండియా ఆశిస్తున్నదని ఆయన అన్నారు.

తృతీయ ప్రణాళిక మూడవ సంవత్సరానికి ఆర్థిక సహాయంపై ఒక నిర్ణయం తీసుకొనడానికి జూన్ నాలుగవ తేదీన పారిస్‌లో అమెరికా, బ్రిటన్, జపాన్ తదితర దేశాలలో ఏర్పడిన ఎయిడ్ ఇండియా క్లబ్, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు సమావేశ మౌతున్నారు.

రెండు ముఖ్యాంశాలపై ఇండియా పైకి ఎయిడ్ ఇండియా క్లబ్ దేశాలు ఆమోదించాయని శ్రీ ఝా చెప్పారు.

1. భావిలో ఆ సంస్థ అందజేసే సహాయం కొన్ని ప్రాజెక్టులతో మాత్రమే ముడిపెట్టరాదు.

2. ఇండియాకు తక్కువ వడ్డీకి ఋణాలివ్వాలి.

ఆర్థికాభివృద్ధి పథకాలకు ఇచ్చే ఋణాలపై తక్కువ వడ్డీ తీసుకోవాలని ఇండియా చేసిన విజ్ఞప్తిని అందరూ ఆమోదించారని శ్రీ ఝా వెల్లడించారు.

చైనా దురాక్రమణ ఫలితంగా పశ్చిమ రాజ్యాలు అందజేస్తున్న సైనిక సహాయం, ఆర్థిక సహాయాన్ని తగ్గించడానికి దారితీయరాదని ఇండియా ఆశిస్తున్నదని శ్రీ ఝా చెప్పారు.

రక్షణవనరాల దృష్ట్యా దేశాభివృద్ధి మందగించడానికి మేము అంగీకరించిన పక్షంలో పోరాటంలో కూడా ఓడిపోతామన్న మా అభిప్రాయంలో ఎయిడ్ ఇండియా క్లబ్ దేశాలు కూడా ఏకీభవిస్తాయని ఆశిస్తున్నాము" అని ఆయన అన్నారు.

దేశాభివృద్ధి క్రమంవదిలితే శత్రువు ప్రదానలక్ష్యం నెరవేరినట్టే కాగలదని శ్రీ ఝా ఉద్ఘాటించారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో భారత ప్రభుత్వం ప్రతిపాదించిన వన్నుల పథకం వల్ల ఎయిడ్ ఇండియా క్లబ్ హర్షం వెలిబుచ్చిందని శ్రీ ఝా అన్నారు.

బర్మింగ్‌హామ్, ఆల్బామాలలో పోలీసుల దౌర్జన్యానికి నిరసన తెలుపుతూ 500 మంది నీగ్రోలు ఈ నెల 6వ తేదీన వైట్‌హౌస్ ముందు ప్రదర్శనలు జరిపినట్టు వాషింగ్టన్ వార్త.

# పొన్నూరు హోమియోపరిషత్ వార్షికోత్సవం

విజయవాడ, మే 7— పొన్నూరు హోమియో పరిషత్ తృతీయ వార్షికోత్సవం ఏప్రిల్ 28 వ తేదీన సంక్కృత కళాశాలలో శ్రీ గొల్లపూడి గోపాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. ఈ ఉత్సవానికి పొన్నూరు పరిసర గ్రామాల హోమియో వైద్యులు పలువురు హాజరయ్యారు.

డాక్టరు పి. వి. గోపాలరావు రచించిన "విరోధన బద్ధకము" అను గ్రంథమును శ్రీ సుబ్బకృష్ణ ఆవిష్కరించారు.

కృష్ణాజిల్లా హోమియో ప్రాక్టీషనర్స్ అధ్యక్షులు శ్రీ జి. వీరభద్రాచార్యులు హోమియో విశిష్టతను వివరిస్తూ దీనికి ప్రభుత్వం అదరాభిమానాలు తక్కువగా వున్నవని. అందుచే మన దేశంలో బాహుళ్యంగా లేదని ప్రజలే అండగా నిల్చి యీ వైద్యాన్ని వ్యాపింపచేస్తున్నారని అన్నారు

ఆంధ్రప్రదేశ్ హోమియోపతి అధ్యక్షులు శ్రీ ఎ. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ త్వరలో రజతోత్సవం ఏర్పాటుచేసి "బి" క్లాస్ రిజిస్ట్రేషను వ్యవధిని పొడిగించి హోమియోపతి వైద్యాన్ని అభివృద్ధిలోనికి తీసుకొని రావడానికి ప్రభుత్వాన్ని కోరాలని చెప్పారు.

శ్రీ పి. వి. గోపాలరావుకు నూతన వస్త్రాలు సమర్పించి, పారితోషికంగా నూటయాభై ఒక్క రూపాయలు సమర్పించినా వారు తిరిగి ఆ ద్రవ్యాన్ని పరిషత్ మూలధనం క్రింద ఉంచదలచామని చెప్పారు.

డాక్టర్ డి. వి. ఎ. ఆచార్య, డాక్టర్ టి. వి. కృష్ణారావు, శ్రీ ఎ. సాంబశివరావు తదితరులు ప్రసంగించారు.

ఆహ్వానితులకు, అల్పాహారవిందు జరిగింది. శ్రీ జి. గోపాల కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

విజయవాడ, మే 7— ప్రఖ్యాత వాగ్గేయకారులు శ్రీ స్వాతి తిరునాళ్ మహారాజావారి 150వ జన్మదినోత్సవం స్థానిక ప్రభుత్వ కళాశాలలో సంగీత, నృత్యకళాశాల ఆవరణంలో రేపు జరుగుతుంది. ఉదయం 8 గంటలకు శ్రీ స్వాతి తిరునాళ్ చిత్రపటావిష్కరణ, సాయంత్రం 5 గంటలకు సభ జరుగుతాయి.

# "అధికోత్పత్తికి రైతులు నూతన పద్ధతులు చేపట్టాలి"

## ఆళ్ళదుర్గం పంచాయతీ సమితి ప్రారంభోత్సవ సభలో రెవిన్యూ మంత్రి ఉద్బోధ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్ మే 7—రెవిన్యూ మంత్రి శ్రీ ఎన్. రామకంద్రారెడ్డి మొన్న ఆళ్ళదుర్గంలో ఆళ్ళదుర్గం పంచాయతీ సమితిని ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంలో జరిగిన సభకు మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ రామకంద్రారెడ్డి ప్రసంగిస్తూ పంచాయతీ సమితి ప్రారంభోత్సవంతో ఆళ్ళదుర్గం బ్లాక్ చరిత్రలో నూతనాధ్యాయం ప్రారంభమయిందని చెప్పారు. సాధారణ ప్రజానీకానికి ఇతోధిక సౌకర్యాలు కలుగజేయడానికి ప్రభుత్వం సమితులు ఏర్పాటు చేస్తున్నదని ఆయన అన్నారు.

రైతులు వ్యవసాయంలో కొత్త పద్ధతుల ననుసరించి అధికోత్పత్తికి దోహదం చేయవలసిందిగా శ్రీ రామకంద్రారెడ్డి ఉద్బోధించారు.

మనకు తగినంత వర్షం సంవత్సరమున్నప్పటికి, తగు పాడి లేదని ఆయన అన్నారు. పాల వుత్పత్తి పెంచడానికి కృషి చేయవలసిందని చెప్పారు.

ప్రభుత్వం గ్రామాలలో మౌలికసౌకర్యాలను వినియోగించుకోవలసిందిగా ఆయన సలహా ఇచ్చారు.

బ్లాక్ అవసరాలను ఎదుర్కొనడానికి స్వయం సహాయంపై ఆధారపడాలని శ్రీ రామకంద్రారెడ్డి చెప్పారు. శ్రీ యుకులు సి ఎన్ శాస్త్రి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షుడు జె రామిరెడ్డి, పి రామకంద్రారెడ్డి (ఎం. ఎల్. ఎ.) కె. నరసింగరావు ప్రభృతులు ప్రసంగించారు.

అంతకు ముందు సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. హనుమయ్య అతిథులకు స్వాగతం చెప్పారు.

# సికింద్రాబాద్‌లో కవి సన్మానం

## నవ్యాంధ్ర కళాకేంద్రం ఆధ్వర్యాన

సికింద్రాబాద్, మే 7—స్థానిక నవ్యాంధ్ర కళా కేంద్రం ఆధ్వర్యాన ఏప్రిల్ 28 వ తేదీన కళాకేంద్రం డాబామీద కవి సమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అధ్యక్షతన శ్రీ దాశరథి రంగాచార్యకు సన్మాన సభ జరిగింది. నవ్యాంధ్ర కళా కేంద్రం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.వి.యన్. తలపతిరావు సదస్యులకు స్వాగతం చెప్పి శేదీన కళాకేంద్రం అధ్యక్షతన శ్రీ దాశరథి రంగాచార్యకు సన్మానం అందజేశారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ తలపతిరావు వందన సమర్పణ చేశారు.


# సైన్యంలో చేరి మాతృభూమికి సేవ చేసే అవకాశం పొందండి.

విద్యార్హతలనుబట్టి రేడియో ఇంజనీరు, ఎలక్ట్రీషియన్, యంత్ర పరికరాల మెకానిక్, మోటారు మెకానిక్, మోటారు డ్రైవరు, ఫిట్టరు, వెల్డర్, కార్పెంటర్, కమ్మరి, కళాయి పని, గుమాస్తా, స్టోర్‌మెన్, ఇతర నిపుణత లేని కార్మికులుగా సైన్యంలో చేరవచ్చు. సికింద్రాబాద్ లోని క్లబ్ రోడ్డులో 219 వ నెంబరు గృహంలో కొత్తగా రిక్రూటుమెంటు ఆఫీసును ప్రారంభించారు.

వారంలో ఏ రోజైనా ఉ॥ 8 గంటలనుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆఫీసర్ ఇన్చార్జి కాప్టెన్ యన్. యన్. జంబోట్కర్‌ను సంప్రదించవచ్చు.

హైద్రాబాదు రెడ్ హిల్స్‌లోని కాన్సర్ ఆస

# కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులుగా దాసప్ప, ఘోష్‌లఎన్నిక

న్యూఢిల్లీ, మే 6—

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఉపనాయకులుగా శ్రీయుతులు హెచ్. సి. దాసప్ప, ఎస్. ఎమ్. ఘోష్‌లు నేడు ఎన్నికైనారు.

శ్రీ రామేశ్వర కాంతియా కోశాధికారిగా ఎన్నికయ్యారు.

కార్యదర్శిగా శ్రీ రఘువాధసింగ్ తిరిగి ఎన్నికైనాడు.

లోకసభనుంచి శ్రీ విభూతిమిశ్రా, రాజ్యసభనుంచి శ్రీ టి. ఎస్ పట్టాభిరామన్‌లు కూడా కార్యదర్శులుగా ఎన్నికైనారు.

శ్రీ హెచ్. సి. దాసప్ప, ఒరిస్సాలో ప్రముఖ కాంగ్రెస్ నాయకుడైన తన ప్రత్యర్థి డాక్టర్ హరేకృష్ణ మెహతాపై 91 వోట్ల తేడాతో వోడించారు.

శ్రీ ఎస్. ఎం. ఘోష్, ఐక్యరాజ్యసమితిలోని భారత ప్రతినిధివర్గంలో బాలాకాలం పర్యటించిన వున్న శ్రీ ఎస్. ఎమ్. కాన్లీవాలాను 232 వోట్ల తేడాతో వోడించారు.

పాతకార్యదర్శి లిద్దరు శ్రీ ఆర్. ఎస్. నందూజారి, శ్రీ పి. ఆర్. బసప్పలు పోటీలో వోడిపోయారు.

గత సంవత్సరం శ్రీ బజాజ్‌తో పోటీచేసి 17 వోట్ల స్వల్పతేడాతో వోడిపోయిన శ్రీ రామేశ్వర కాంతియా నేడు తన ప్రత్యర్థి బజాజ్‌పై 209 వోట్ల తేడాతో గెలుపొందారు.

ఉభయ సభలలోని 543 మంది కాంగ్రెస్ సభ్యులలో 422 మంది వోటు చేశారు. ప్రధాని నెహ్రూ ఆలస్యమైన వోటు చేశారు.

62 సంవత్సరాల వయస్సుగల దాసప్ప 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ సంస్థలో పని చేస్తున్నారు.

1940 సంవత్సరంలో ఆయన న్యాయవాద వృత్తిని విడిచిపెట్టి రాజకీయాలలో ప్రవేశించారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడవడానికి రెండు సార్లు ఎన్నికైనాడు 1938 నుంచి 1947 మధ్య అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు.

ఆయన చాలా కాలం మైసూరు శాసనసభ సభ్యుడిగా వున్నారు. స్వాతంత్ర్యం వచ్చినతరువాత ఎన్నికైన మొదటి మైసూరు మంత్రి మండలిలో అరు సంవత్సరాలు ఆర్థిక, పరిశ్రమల మంత్రిగా పనిచేశారు.

మూడు సంవత్సరాలుపాటు, రాజ్యసభ సభ్యుడిగా వుండి, తరువాత బెంగుళూరునుంచి లోకసభకు ఎన్నికైనారు.

శ్రీ దాసప్పకు 255 వోట్లు రాగా, ఆయన ప్రత్యర్థి డాక్టర్ మెహతాకు 164 వోట్లు వచ్చాయి.

శ్రీ ఘోష్‌కు 318 వోట్లు, శ్రీ కాన్లీవాలాకు 88 వోట్లు వచ్చాయి.

ఎన్నికైన ముగ్గురు కార్యదర్శులలో రెండవసారి తిరిగి ఎన్నికైన శ్రీ రఘునాథ్ సింగ్‌కు అత్యధికంగా వోట్లు పోలయ్యాయి, ఆయనకు 194 వోట్లు వచ్చాయి.

మిగిలిన ఇద్దరు కార్యదర్శులు శ్రీ విభూతి మిశ్రా, శ్రీ టి. యస్ పట్టాభిరామన్‌లకు 176, 165 వోట్లు వచ్చాయి.

కోశాధికారిగా ఎన్నికైన శ్రీ కాంతియాకు 309 వోట్లు రాగా, ఆయన ప్రత్యర్థి శ్రీ ఆర్. బజాజ్ 100 వోట్లు వచ్చాయి.

కార్యవర్గ పోటీలలో ఓడిపోయినవారిలో పంజాబ్‌కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ వాది దివాన్ చమన్‌లాల్, శ్రీ జి. ఎస్. వజాక్ వున్నారు.

కార్యవర్గ సభ్యులుగా ఈ క్రింది వారు ఎన్నికైనారు. శ్రీయుతులు భగవత్‌ఝా ఆజాద్, బిజి అబ్దుల్ రషీద్, భక్తదర్శన్, పి. పి బరుహా, సి. ఆర్. చక్రవర్తి, ఎస్.వి. గడెక్వాడ్, ఆదిత్యప్రసాద్ జైన్, హరిశ్చంద్ర మాథుర్, గురుముఖ్ సింగ్ ముసాఫిర్, మహేశ్వర్ నాయక్, కె. సి. పంత్, ఎస్. సి. సామంత్, డాక్టర్ రామసుభగ్ సింగ్, మహావీర్ త్యాగి, రాతేయ లాల్‌వ్యాస్, సాదిక్ అలీ, సురేష్ జె. దేశాయ్, ఏస్. ఎం. లింగం, శ్యామనందన్ మిశ్రా, దేవకీనందన్ నారాయణ్, ఎస్. డి. పాటిల్, శ్రీరామ సహాయ్, సత్యధరన్ శాస్త్రి, శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ.

## గుంటూరులో బాస్కెట్‌బాల్ కోచింగ్ క్యాంపు ముగింపు

గుంటూరు, మే 7— ఇటీవల 10 రోజులపాటు యిక్కడ హిందూకళాశాలలో యివ్వబడిన ఆంధ్రరాష్ట్ర బాస్కెట్‌బాల్ కోచింగు క్యాంపు ముగిసింది.

ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ కె. ముత్తుస్వామి అధ్యక్షత వహించి బహుమతులు పంచిపెట్టారు. పంచు కార్యదర్శి శ్రీ జె. వి. నరసింహారావు స్వాగతంచెప్పి, నివేదిక సమర్పించారు.

ప్రధానకోచి శ్రీ నందా రాష్ట్ర సంఘం వారు రు 25 లు, సిటీ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ తరఫున శ్రీ ఆర్. కె. వి. రమణ శాస్త్రి రు. 110 లు నిధి సమర్పించారు.

శ్రీ నందా తమకృతజ్ఞతలెల్పారు.

అనంతరం పోటీదార్లు బాస్కెట్‌బాల్ ఆడారు, ప్రారంభంలో అల్పాహార విందు జరిగింది.

## సైనిక కుటుంబాలకు సహాయం

### పశ్చిమ గోదావరి జిల్లాలో న్యాయవాదులు, డాక్టర్ల సంసిద్ధత

హైదరాబాద్, మే 6— అత్యయిక పరిస్థితి దృష్ట్యా సైన్యంలో పనిచేసేవారి కుటుంబాలకు సహాయం చేయడానికి పశ్చిమ గోదావరి జిల్లాలో ఈ దిగువ న్యాయవాదులు తమ సంసిద్ధతను ప్రకటించారు.

శ్రీయుతులు ఎ జగన్నాథం (ఏలూరు బార్ అసోసియేషన్, వి జి లెన్స్ కమిటీ కార్యదర్శి), ఎం. పద్మనాభం (భీమవరం), ఎ. వెంకట్రాయుడు (నర్సాపురం), జి ప్రభాకరరావు (నర్సాపురం). తణుకుకు చెందిన న్యాయవాదులు శ్రీయుతులు ఏ. శ్రీ రామారావు, వి విశ్వేశ్వరరావు, టి. రామచంద్రరావు, ఎం. సత్యనారాయణరావు, బి. ఎస్ ఆర్. అంజనేయులు, బి. శ్రీరామమూర్తి, కె ఎస్. సుబ్బారావు, వి. వెంకటరెడ్డి, ఎల్. ఎస్. ప్రకాశరావు, పి. శ్రీరామరాజు, కె. బ్రహ్మానందరావు, కోదూరి రామారావు, కె. అనంతరామమూర్తి, ఎం. పాపారావు, ఆర్. ప్రభాకరరావు, కె. సూర్యనారాయణరాజు, తాడేపల్లిగూడెంకు చెందిన శ్రీ వి. వెంకటేశ్వర్లు సైన్యంలో వున్నవారి కుటుంబాలకు సహాయం చేయగలమని స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు.

సైన్యంలో వున్నవారి కుటుంబాల వారికి వైద్య సహాయం చేయడానికి తమ సంసిద్ధతను ప్రకటించిన డాక్టర్లు:

డాక్టర్ కె. కృష్ణమూర్తి (ఆగర్రు) శ్రీ కె. ఎస్. నరసింహారావు (జిన్నూరు) డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి (భీమవరం) తణుకుకు చెందిన డాక్టర్లు టి. వి. కృష్ణమాచార్య, డి. గోపాలకృష్ణమూర్తి, డి. సోమరాజు, టి. నరసింహారావు, టి. భాస్కరరావు, టి. వెంకటేశ్వరరావు, టి. ఎస్. సత్యనారాయణ, టి. వి. సీతారామయ్య, ఎస్. శేషగిరిరావు, ఎస్. ప్రకాశరావు, నరసాపురంకు చెందిన డాక్టర్లు వి శంకరరావు, కె. ఆదినారాయణ, కె. వెంకటరత్నం, గణపవరానికి చెందిన డాక్టర్లు జె. జగన్నాథరావు, శ్రీ వి. బాపన్న, వి. మాధవరావుగారలు వైద్య సహాయం చేయడానికి తమ సంసిద్ధతను వ్యక్తపరచారు.

## న్యూయార్క్ కాటన్

న్యూయార్క్ మే 6—

| | |
|---|---|
| ఓపెనింగ్ | 33.06 |
| క్లోజింగ్ | 33.06 |

## టైప్‌రైటింగ్, షార్ట్‌హాండ్ పరీక్షలు

### సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ ప్రకటన

హైదరాబాద్, మే 7—జంటనగరాలలో టైప్‌రైటింగ్, షార్ట్‌హాండ్‌లలో ఈ దిగువ పేర్కొన్న విధంగా ఆయా కేంద్రాలలో పరీక్షలు జరుగుతాయని సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ తెలియ జేస్తున్నారు.

టైప్‌రైటింగ్, షార్టుహాండ్ (ఇంగ్లీషు తెలుగు) పరీక్షలు హైదరాబాద్‌లోని గవర్నమెంటు సిటీ కాలేజీలో 10 వ తేదీన జరుగుతవి.

టైప్ రైటింగ్ పరీక్షలు 10, 11 తేదీలలో సికింద్రాబాద్‌లోని జూనియర్ పెక్నికల్ స్కూల్ అండ్ వర్క్‌షాప్ (మారేడ్‌పల్లి)లో జరుగుతాయి షార్టుహాండ్ పరీక్షలు కూడా పై స్కూలులో 15, 16 తేదీలలో జరుగుతాయి.

అభ్యర్థులు ఆయా కేంద్రాల సూపరింటెండెంట్లువద్దనుంచి పరీక్షలకు నాలుగు రోజుల ముందునుంచి గుర్తింపు కార్డులేట్లు చూపి, హాల్ టికెట్లు తీసుకొనవచ్చును ఇతర వివరములు ఆయా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లవద్ద మంచి తెలుసుకోవచ్చును.

నందిగామ, మే 7—నందిగామ, కంచికర్ల, జగ్గయ్యపేట, రామిరెడ్డిపల్లి బ్లాకుల ప్రాథమికోపాధ్యాయ సంయుక్త మహాసభలు 18, 19 తేదీలలో నందిగామలో జరుగుతాయని మహాసభకువచ్చు ఉపాధ్యాయ ప్రతినిధు లందరకు ఉచిత భోజన వసతులు కల్పించ ఇడువని ఆహ్వాన సంఘం కార్యదర్శి శ్రీ కంకర్ల సుబ్బారావు తెలియ జేస్తున్నారు.

## అధికార భాషల బిల్లు:

# "ప్రత్యక్ష చర్యకు దిగేవారు బాగా ఆలోచించుకోవాలి"

### —కేంద్ర మంత్రి శ్రీ శాస్త్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మే 6—

అధికార భాషల బిల్లుకు వ్యతిరేకంగా ఏవిధమైన ప్రత్యక్ష చర్యనైనా తలపెట్ట దలచినవారు అలాంటి కార్యక్రమానికి దిగేముందు బాగా ఆలోచించుకొనడం మంచిదని కేంద్ర హోమ్ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడు హెచ్చరించారు.

అధికార భాషల బిల్లుపై రాజ్యసభలో జరిగిన చర్చలో ఆయన జోక్యం కలిగించుకుని మాట్లాడుతూ ప్రస్తుతం దేశం చాలా క్లిష్ట పరిస్థితిలో వున్నదని చెప్పారు.

న్యాయపట్టాలను ఎవరైనా ధిక్కరించడానికి నిర్ణయించుకుంటే, ప్రభుత్వం ఆ సవాలును ఎదుర్కొనడానికి సిద్ధంగా వున్నదని ఆయన వక్కాణించారు. అలా కాకపోతే ప్రభుత్వమైన ఎలా పనిచేయగలదని ఆయన ప్రశ్నించారు.

ప్రభుత్వం చర్య తీసుకొనవలసిన అవసరం కల్పించే కార్యక్రమాన్ని ఎవ్వరూ చేపట్టరనే ఆశ తనకు వున్నదని ఆయన చెప్పారు.

ప్రత్యక్ష చర్యను ప్రారంభించగలమని బెదిరించిన ద్రవిడ మున్నేట్ర కజగం నాయకుడు శ్రీ అన్నాదురైని ఉద్దేశించి, మంత్రి ఇలా అన్నారు:

"ప్రత్యక్ష చర్యను ప్రారంభించడం వాంఛనీయమేనా అందువల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుంది? శ్రీ అన్నాదురై ఈ విషయాన్ని గురించి తిరిగి పరిశీలించగలరని, సరియైన నిర్ణయానికి రాగలరని ఆశిస్తున్నాను. ఈ నిర్ణయం రాజ్యాంగబద్ధమైన పద్ధతుల ద్వారా ప్రతిఘటించకలమే సరైన నిర్ణయం కాగలదు. మెజారిటీ అభిప్రాయాన్ని ఆయన తనకు సుముఖంగా చేసుకోలేకపోతే ప్రభుత్వం, పార్లమెంటుల నిర్ణయాన్ని ఆయన ఆమోదించాలి."

## రాజేన్‌బాబు చితాభస్మానికి నిడదవోలులో భక్త్యంజలి

నిడదవోలు, మే 7— ఏప్రిల్ 27 వ తేదీ ఉదయం నిడదవోలు రైల్వే స్టేషన్‌లో రాజమండ్రి తీసుకొని వెడుతున్న మాజీ రాష్ట్రపతి రాజేన్‌బాబు చితాభస్మానికి శ్రీయుతులు అల్లూరి బాపిరాజు, కలిదిండి విజయ నరసింహరాజు, చేకూరి వెంకటపతిరాజు, షేక్ మీరామొహిద్దీన్, ఎన్. వి. ఆర్. అంజనేయులు మొదలగువారు పూలమాలలతో భక్త్యంజలి ఘటించారు.

కృష్ణా జిల్లా ఆడవినెక్కలంలో పార్కుకు ప్రారంభోత్సవం జరిపిన మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావును సన్మానించిన సందర్భంలో తీయబడిన ఫొటో

# "స్వాతంత్ర్యసాధనకు మార్గం చూపించిన మహనీయుడు"

### —శ్రీ మోతీలాల్ నెహ్రూకు రాష్ట్రపతిజోహార్లు

న్యూఢిల్లీ, మే 6—

పండిట్ మోతీలాల్ నెహ్రూ నిష్కల్మష హృదయుడని, దేశపురోభివృద్ధికి ఆయన అసమానమైన సేవ చేశారని రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు జోహార్లర్పించారు.

కేంద్ర శాసనసభలో అరు సంవత్సరాలు ప్రతిపక్ష నాయకుడుగా వుండి, భిన్నాభిప్రాయాలుకల ప్రతిపక్ష సభ్యులనందరిని కూడగట్టి ఒకే జట్టుగా ఏర్పరచి నాలుగు బడ్జెట్‌లను అసెంబ్లీ వ్యతిరేకించేటట్టు చేశారని ఆయన అన్నారు.

మోతీలాల్ నెహ్రూ శతజయంతి కమిటీ అధ్యక్షులు హోదాలో రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ నేడు లాంఛనప్రాయంగా పండిట్ మోతీలాల్ నెహ్రూ విగ్రహాన్ని పార్లమెంటుకు బహూకరించారు.

భారత స్వాతంత్ర్య సమరంలోను, కేంద్ర శాసన సభలో ప్రతిపక్ష నాయకుడుగాను పండిట్ మోతీలాల్ చేసిన సేవకు ఈ సందర్భంలో పలువురు జోహార్లర్పించారు.

ప్రధాని నెహ్రూ, కేంద్ర మంత్రులు, పార్లమెంట్ సభ్యులలో పెక్కు మంది ఈ ఉత్సవానికి హాజరైనారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, పండిట్ మోతీలాల్ తన అనుచరుల ఆభిమానం, విశ్వాసాన్ని, తన ప్రత్యర్థుల నుంచి గౌరవం, ఆదరణను చూరగొన్నారని అన్నారు.

ఇండియా జాతీయవాదం, విదేశీ ప్రభుత్వం మధ్య కేంద్ర అసెంబ్లీలో జరిగిన పోరాటంలో ఆయన జాతీయ వాదులకు నాయకత్వం వహించారని, స్వాతంత్ర్య సిద్ధికి ఆయన బీజం నాటారని రాష్ట్రపతి అన్నారు.

హుందాతనం, క్రమశిక్షతోకూడిన ఆయన ప్రవర్తనను పార్లమెంటు ఆవరణలోనికి ప్రవేశించే ముందు మనం జ్ఞాపకం వుంచుకొనాలని ఆయన చెప్పారు.

పార్లమెంటరీ సంస్థల అభివృద్ధికి పండిట్ మోతీలాల్ చేసిన ప్రత్యేకకృషి తనకు బాగా తెలుసునని, మనదేశ రాజ్యాంగం ముసాయిదా రూపొందించవలసిందిగా కోరబడిన అఖిలపక్ష సంఘానికి ఆయన అధ్యక్షుడుగా వున్నారని ఆయన తెలిపారు.

## ఫ్రెంచి సోమాలిలాండ్‌లో అల్లర్లు

### పోలీసు కాల్పులలో తొమ్మిదిమంది మృతి

జిబౌటి మే 6—ఫ్రెంచి సోమాలిలాండ్‌లోని హార్జిసాలో ప్రభుత్వ సైనికులకు, పౌరులకు మొన్న జరిగినకాల్పులసంఘటనలో తొమ్మిదిమంది మరణించారని, అనేకమంది గాయపడినారని, జిబౌటి రేడియో ప్రకటించింది.

ఈ సంఘర్షణలను పురస్కరించుకుని ప్రభుత్వం కర్ఫ్యూను విధించింది.

కేంద్ర ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమే ఈ అల్లర్ల ఉద్దేశ్యమని రేడియో ప్రకటనలో తెలియజేశారు.

## హైదరాబాద్‌కు జూన్ 30 తేదీన రాష్ట్రపతి రాక

హైదరాబాద్, మే 6—రాష్ట్రపతి రాధాకృష్ణన్ జూన్ 30 వ తేదీన ఇక్కడికి వస్తున్నారు. ఆయన ఇక్కడ బొలారంలోని రాష్ట్రపతి నిలయంలో మూడు, నాలుగు వారాలపాటు వుంటారు.

## ఆకాశవాణిలో విదేశ భాషల ప్రసార విభాగాలు

### భారతీయులనునియమించడానికే ప్రయత్నిస్తున్నట్లు మంత్రివెల్లడి

న్యూఢిల్లీ, మే 6— ఆలిండియా రేడియోలో వివిధ భాషాప్రసార విభాగాలలో భారతీయులనే సాధ్యమైనంతవరకు నియమించడానికి ప్రయత్నిస్తున్నట్లు రేడియో, సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ శ్యామనాథ్ నేడు లోకసభలో తెలియజేశారు.

శ్రీ హెచ్. వి. కామత్ ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ వివిధ భాషా ప్రసార విభాగాలలో మొత్తం 28 మంది విదేశీయులు పనిచేస్తున్నారని చెప్పారు.

బైసీస్ భాష విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగి గూఢచారి కార్యకలాపాలలో పాల్గొన్నాడన్న నేరంపై, ఇటీవల అరెస్టు చేశారని, ఆ ఉద్యోగి ప్రసంగ పాఠంలో తనకుఅనుగుణంగా కొంతభాగాన్ని తీసివేసిన మాట నిజమేనా? అని శ్రీ కామత్ ప్రశ్నించారు.

ఇటువంటి సంఘటనలు జరగకుండా ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకున్నదని కూడా శ్రీ కామత్ ప్రశ్నించారు.

శ్యామనాథ్ సమాధానమిస్తూ బైసీస్ భాష విభాగంలోని కొంతమంది "ఎనౌన్సర్ల" విషయంలో చిక్కులు ఎదురవుతున్నవని, ఇతర భాషా విభాగాలకు సంబంధించినంతవరకు ప్రసార కార్యక్రమాలను నిశితంగానే పరిశీలించడం జరుగుతున్నదని చెప్పారు.

## "వ్యావహారికభాషా ప్రచారానికి మూలపురుషుడు"

### ఢిల్లీ సభలో గురుజాడకు ప్రముఖుల జోహార్లు

న్యూఢిల్లీ, మే 6—మహాకవి గురుజాడ అప్పారావు జయంత్యుత్సవం ఢిల్లీలో జరిగిన సందర్భంలో రాష్ట్రపతి రాధాకృష్ణన్ చేసిన ప్రసంగాన్ని కిన్న ప్రకటించాము. మిగిలిన వివరాలను ఇక్కడ పొందుపరచున్నాము —ఎడిటర్

డాక్టర్ భగవంతం ప్రసంగిస్తూ, మహాకవి గురుజాడ సందేశం జాతీయ, అంతర్జాతీయ ప్రయోజనం కలిగినదయినందువల్ల, దేశ ప్రజలందరిలో ఆయన సందేశాన్ని ప్రచారం చేయాలన్నారు.

శ్రీ నార్ల వెంకటేశ్వరరావు (ఎం. ఏ) మాట్లాడుతూ, ఆయన రచనలు పాత పద్ధతులపై దాడి జరిపి, సాంఘిక పునరుజ్జీవనానికి దారి తీసినవన్నారు.

గురుజాడ చిరస్మరణీయుడని, భావితరాలపై ఆయన రచనల ప్రభావం ఎక్కువగా వుంటుందని ఆయన చెప్పారు.

గురజాడ అప్పారావు వ్యవహారిక భాషా ప్రచారానికి మూల పురుషుడని, వ్యవహారిక భాషాలో వ్రాసిన పాత్య గ్రంథాలపై ఆంధ్ర ప్రభుత్వం నిషేధం విధించడం గురుజాడ వారికి జోహార్లర్పించడం కాబోదన్నారు.

శ్రీ కె. ఈశ్వరదత్తు అధ్యాత్మిక రూపొందించబడిన గురుజాడ స్మారక సంచికను రాష్ట్రపతి రాధాకృష్ణన్ ఆవిష్కరించారు.

బహిరంగ సభానంతరం సంగీత కార్యక్రమం, నాటక ప్రదర్శన జరిగినది.

మంత్రులు, పార్లమెంటు సభ్యులు, ఉన్నతాధికారులతో సహా ఢిల్లీలో వి పెక్కుమంది ఆంధ్రులు ఈ కార్యక్రమాలను తిలకించారు.

ఆదివారం ఉదయం ఢిల్లీ చీఫ్ కమిషనర్ భగవాన్‌సాహి, గురుజాడ అప్పారావు జీవితం, రచనలపై గోష్ఠికి ప్రారంభోత్సవం చేశారు.

అంతర్జాతీయ ద్రవ్య నిధి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి. జాకబ్ సన్ మే అయిదవ తేదీన లండన్ అనువత్రిలో హృద్రోగం వల్ల మరణించారు.

# కాశ్మీర్ సమస్యపై కరాచీలో ఉన్నతస్థాయి సంభాషణలు

### —శ్రీ భుట్టోతో కాండ్స్, టాల్బట్‌ల సమావేశం

కరాచి, మే 6—

కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ విదేశాంగ మంత్రి శ్రీ భుట్టోతో బ్రిటిష్ మంత్రి శ్రీ కాండ్స్, అమెరికా ఉపవిదేశాంగ మంత్రి శ్రీ టాల్బట్‌లు నేటి సాయంత్రం విడివిడిగా ఇక్కడ చర్చలు జరిపారు.

ప్రధాని నెహ్రూతో ఢిల్లీలో చర్చలు ముగించుకుని నేటి మధ్యాహ్నమే శ్రీ కాండ్స్ ఇక్కడకు వచ్చారు.

కాండ్స్, భుట్టో సమావేశం దాదాపుగంటసేపు జరిగింది. ఈ సమావేశంలో పాకిస్తాన్ విదేశాంగశాఖ కార్యదర్శి పాల్గొన్నారు. కాశ్మీర్ సమస్యపై ఇండో-పాక్ చర్చలలో పాల్గొన్న సీనియర్ పాక్ అధికారులుకూడా పాల్గొన్నారు. అంతకుపూర్వం అమెరికా ఉపవిదేశాంగ మంత్రి శ్రీటాల్బట్ శ్రీభుట్టోను కలుసుకొన్నారు.

ఈ సమావేశంలో పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ మెక్‌నాటి కూడా పాల్గొన్నారు.

ఈ చర్చల సరళిని గురించి వ్యాఖ్యానించడానికి శ్రీ కాండ్స్, శ్రీ టాల్బట్‌లు నిరాకరించారు.

శ్రీ కాండ్స్ నేటి రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు. శ్రీ టాల్బట్ రేపు ఉదయం వాషింగ్టన్ వెడతారు.

కాశ్మీర్ సమస్యపై ఇండో-పాక్ చర్చలలో పాల్గొన్న సీనియర్ పాక్ అధికారులుకూడా పాల్గొన్నారు. అంతకుపూర్వం అమెరికా ఉపవిదేశాంగ మంత్రి శ్రీటాల్బట్ శ్రీభుట్టోను కలుసుకొన్నారు.

ఈ సమావేశంలో పాకిస్తాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ మెక్‌నాటి కూడా పాల్గొన్నారు.

ఈ చర్చల సరళిని గురించి వ్యాఖ్యానించడానికి శ్రీ కాండ్స్, శ్రీ టాల్బట్‌లు నిరాకరించారు.

శ్రీ కాండ్స్ నేటి రాత్రి ఇక్కడనుంచి బయలుదేరి లండన్ వెళ్ళారు. శ్రీ టాల్బట్ రేపు ఉదయం వాషింగ్టన్ వెడతారు.

## గుంటూరులో న్యాయవాదులచే నాటక ప్రదర్శన

గుంటూరు, మే 7— గుంటూరు అదిషనల్ జిల్లా మునసబు శ్రీ గంటి గోపాలంగారి పర్యవేక్షణలో, ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్‌వారి ఆధ్వర్యాన ఇటీవల ఏకాదండయ్య పంతులు హాలులో పన్నాటి యుద్ధం నాటకం ప్రదర్శింపబడినది.

శ్రీ ఎస్. వి. ఎల్. నరసింహారావు నాటకానికి ప్రారంభోత్సవం చేశారు. జిల్లా జడ్జి, ఇతర జడ్జీలు, న్యాయశాఖోద్యోగులు న్యాయవాదులు, ఆహూతులు హాజరయ్యారు. నాటకంలో శ్రీ పాత్రలుతప్ప మిగిలిన పాత్రధారులంతా న్యాయవాదులే. కార్యదర్శి శ్రీ మండపాటి రామలింగేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

## రంపయర్రంపాలెంలో పన్నుల వసూలు

రంపయర్రంపాలెం, మే 7— తూర్పు గోదావరిజిల్లా కోడుకొండ బ్లాకులోని రంపయర్రంపాలెంలో 1962-63 సంవత్సరం బాకీ పన్నులు నూటికి నూరుపాళ్ళ వసూలైనట్లు పంచాయతీ అధ్యక్షులు శ్రీ వెంకట సత్యం తెలియ జేస్తున్నారు.

# ఉత్తమమైన ఆటోమేటిక్ ఆయుధాల ఉత్పత్తి

### దేశంలో జరుగుతున్నట్లు లోకసభలో మంత్రి శ్రీ రఘురామయ్య వివరణ

న్యూఢిల్లీ, మే 6—

ఉత్తమమైన ఆటోమేటిక్ ఆయుధాలు నేడు మన కర్మాగారాలలో పెద్ద సంఖ్యలో ఉత్పత్తి అవుతున్నవని రక్షణోత్పత్తిశాఖ మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నేడు లోకసభలో వెల్లడించారు.

కొన్ని ప్రశ్నలకు ఆయన జవాబు చెబుతూ ప్రస్తుతం మన దేశంలో మన నిపుణులే ఆటోమేటిక్ రైఫిళ్ళు తయారు చేస్తున్నారని చెప్పారు. అనేక విధాల పరీక్షించి ఇవి ఉత్తమమైనవని తేల్చినట్లు కూడా ఆయన చెప్పారు.

మొన్నటి యుద్ధంలో చైనీయులు వుపయోగించిన తేలికరకం ఆటోమేటిక్ ఆయుధాలను మనం కూడా ఉత్పత్తి చేయవలసిన అవశ్యకత గుర్తించబడిందా? అని ప్రశ్నించగా, గుర్తించామని, ఆటోమేటిక్ ఆయుధాల ఉత్పత్తికి అత్యధిక ప్రాధాన్యత నివ్వబడుతున్నదని ఆయన చెప్పారు.

## గుంటూరులో కోర్టు స్టాంపుల కొరత

### నివారణకు తగు చర్యలు గైకొనాలని న్యాయవాదుల సంఘం అభ్యర్థన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గుంటూరు, మే 7—గుంటూరులో కోర్టు ఫీజు స్టాంపుల కొరతవల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు, పట్టణం మొత్తానికి ముగ్గురికి మాత్రం నియమించడం వల్ల ఒక్కొక్కరికి నెలకు 150 రూపాయలు కమిషన్ వచ్చు స్టాంపులు ఇవ్వడం వల్ల ఈ ఇబ్బంది యేర్పడినది. తక్కువ విలువగల స్టాంపులు ఇచ్చుటలేదు. ఇతర ప్రాంతాల నుంచి కూడ వచ్చి స్టాంపులు అమ్ముకున్నారు. స్టాంపుల కొరత యేర్పడినందువల్ల కొంతమంది అవసరాన్నిబట్టి ఎక్కువ విలువపెట్టి కూడ కొనవలసిన అవసరం ఏర్పడుతున్నది. ఈ విషయాన్ని గురించి న్యాయవాదుల సంఘం ఒక తీర్మానాన్ని చేసి జిల్లాజడ్జికి, ప్రభుత్వానికి పంపారు.

## రక్షణ నిబంధనలకింద చరాస్తి స్వాధీనం

### నష్టపరిహారం ట్రిబ్యునల్ నియామకం

హైదరాబాద్, మే 7—1962 ఇండియా రక్షణ నిబంధనలకింద కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కి నష్టపరిహారం ట్రిబ్యునల్‌ను నియమించినది. ఈ ట్రిబ్యునల్ కేంద్ర కార్యాలయం హైదరాబాద్‌లో వుంటుంది.

ఇండియా రక్షణ నిబంధనలకింద మోటారు వాహనాలు లాంటి చరాస్తి స్వాధీనం చేసుకున్న సమయాలలో చెల్లించవలసిన నష్టపరిహారం విషయంలో అపీలు చేసుకొనడానికి ఈ ట్రిబ్యునల్‌ను నియమించారు.

శ్రీ సముద్దీన్ మహమ్మద్, సీనియర్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జి హైదరాబాద్, అసిస్టెంట్ అసెస్టెంట్, ఇన్‌కంటాక్స్ కమిషనర్ ఈ ట్రిబ్యునల్‌లో సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఇండియా రక్షణ నిబంధనలకింద తమ స్వాధీనం చేసుకొన అధికారాలను రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు, జిల్లా మేజిస్ట్రేట్‌కు భూమి స్వాధీనం కలెక్టర్లు, భూమి స్వాధీనం చేసుకొనడానికి నియమించిన ఇతర అధికారులకు మిలటరీ ఎస్టేట్ అధికారులకు సీపీ ప్రాంతంలో అసిస్టెంట్ పొలిటికల్ అధికారులకు కేంద్ర ప్రభుత్వం అధికారులు నియమించినది.

## చీరాల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం

### ఆగిపోయే ప్రమాదం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చీరాల, మే 7— సుమారు నాలుగు లక్షల రూపాయల ఖర్చుతో నిర్మించబడ్డిన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం ఆగిపోయినట్టుగనే భావించవచ్చునని నాలేదీన యిక్కడ గుంటూరు జిల్లా మెడికల్ ఆఫీసరు శ్రీ ఆర్. ఆర్. "ఆంధ్రజ్యోతి" విలేకరితో మాట్లాడుతూ తెలియజేశారు.

శ్రీ రెడ్డి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించారు. అసిస్టెంట్ సర్జన్ డా. వి. వి రమణయ్య, లేడీ డాక్టరు సత్యవతిగారలు డాక్టరు రెడ్డి వెంట వున్నారు.

అన్ని సౌకర్యాలతో కూడిన ఆసుపత్రి ఏర్పరచాలన్న నిర్ణయం మేరకు ఇప్పటి చీరాలలో 10 ఎకరముల స్థలం సేకరించి నిర్దంగా వుంచారని, ఇంతలో దేశం అత్యయిక పరిస్థితి ఏర్పడిందని, భవనం మీద డబ్బు హెచ్చుగా ఖర్చు జేయడం జరగకపోవచ్చునని అయితే ప్రభుత్వ నిర్ణయం ఎలావుంటుందో తెలియదని మెడికల్ ఆఫీసర్ వివరించారు.

## రాష్ట్ర రైతు సంఘం

### జనసంఘం బందరు మహాసభలో నిర్ణయం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మే 6—ఇక్కడ జరుగుతున్న ఆంధ్రప్రదేశ్ జనసంఘం మహాసభల సందర్భంలో రైతు మహాసభను కూడా ఏర్పాటు చేశారు. ఈ మహాసభకు శ్రీ వెంకటరత్నం అధ్యక్షత వహించారు.

వ్యవసాయం కూడా ఒక విధమైన పరిశ్రమేనని అయితే ఇతర పరిశ్రమలకు లభించు సదుపాయాలు, రక్షణలు వ్యవసాయానికి ప్రభుత్వం కల్పించడం లేదు దానికి ప్రధాన కారణం, రైతులు సంఘటితంగా వ్యవహరించకపోవడమేనని శ్రీ వెంకటరత్నం తమ అధ్యక్షోపన్యాసంలో చెప్పారు.

సరియైన కాలంలో ఎరువులు సరఫరా చేయకపోవడం, మేలురకం పరికరాలు రైతులకు అందించకపోవడం మున్నగు వాటివలన వ్యవసాయం దెబ్బతింటుంది రైతులు పండించు ధాన

## కర్నూలు మునిసిపాలిటీ

### చైర్మన్‌గా శ్రీ పాలాది రామయ్య ఏకగ్రీవంగా ఎన్నిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, మే 7— కర్నూలు పురపాలక సంఘం అధ్యక్షులుగా పట్టణ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

1962 అక్టోబర్‌లో అప్పటి చైర్మన్ శ్రీ మహబూబ్ అలీఖాన్‌ను ప్రభుత్వం తొలగించిన కారణంగా ఈ ఎన్నిక జరిగింది. 32 సభ్యులలో 21 మంది హాజరయ్యారు.

శ్రీ రామయ్యగారి పేరును శ్రీ జె. లక్ష్మణసింగ్‌ఠాకూర్ ప్రతిపాదించగా శ్రీ అబ్దుల్‌గఫార్ బలపరచారు. మరొక ప్రతిపాదన లేనందున శ్రీ రామయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

శ్రీ పాలాది రామయ్య చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంలో స్థానిక శారదా సంగీత పాఠశాల సభ్యులు, మునిసిపల్ ఉద్యోగులు ఆయనకు సన్మానంజరిపారు.

శ్రీ పాలాది రామయ్య 1919లో జన్మించారు. ఎన్నిక అనంతరం ఆయన ఒక ప్రకటన చేస్తూ, పురపాలక సంఘం సభ్యులను అభినందించారు. వచ్చే నెలలో ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి, పురపాలక శాఖ వ్యవహారాల శాఖ మంత్రులకు పౌర సన్మానం జరపడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్టుకూడా ఆయన వెల్లడించారు.

## కర్నూలుమునిసిపల్ సమావేశం

### కొందరు సభ్యుల వాకౌట్

కర్నూలు, మే 7—కర్నూలు పురపాలక సంఘం సాధారణ సమావేశం అధ్యక్షులు శ్రీ పాలాది రామయ్య అధ్యక్షతన జరిగింది.

సమావేశం ప్రారంభంలో శ్రీ కె. విఠల్‌రావు ఈ సమావేశం జరగడానికి వీలులేదని అత్యంతరం తెలిపి, అధ్యక్షుని ఎన్నికకూడా సరియైనది కాదని అన్నారు.

అధ్యక్షులు మాట్లాడుతూ మునిసిపల్ పబ్లరీక్యా రూలు 1 8 (11) ప్రకారం అధ్యక్ష, ఉపాధ్యక్ష ఎన్నికలు విరోధింత బడినవని పై అభ్యంతరాన్ని త్రోసిపుచ్చారు.

అంతట శ్రీయుతులు కె. విఠల్‌రావు, అర్. ఎల్లప్ప, నజీర్ అహమ్మద్, సమావేశంనుంచి వాకౌట్ చేశారు. తర్వాత 22 మందితో సమావేశం జరిగింది.

## బుడమంత గ్రామంలో తగాదా

### ఒకని మరణం

నెల్లూరు, మే 7—కావలితాలూకా, బుడముంత గ్రామానికి చెందిన 39 సంవత్సరాల వయస్సుగల ముంగపూరు వెంకటరెడ్డిని కత్తిపోటు గాయాలతో ఈ నెల రెండవ తేదీన కావలి వైద్యశాల అస్పత్రిలో చేర్చారు. ఆదే రోజు రాత్రి అతడు ఆ గాయాలవల్ల మరణించాడు. పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## చెలంచర్ల అడవిలో శవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నెల్లూరు, మే 7— కావలి తాలూకా చెలంచర్ల గ్రామానికి చెందిన బుడి పాపయ్య శవం ఈ నెల ఒకటవ తేదీన అడవిలో ఆ గ్రామస్తులు కనుగొన్నారు.

కావలికి నలుగు మైళ్ళ దూరంలో వున్న నారాయణపురానికి ఏర్పడుగా అడవిలో అతని శవం వున్నదట. గత నెల 20వ తేదీ నుంచి అతని ఆచూకీ తెలియడంలేదని అంటున్నారు.

శవంపై గాయాలు వున్నవని అంటున్నారు. కావలి పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

## నిడదవోలు రైల్వే స్టేషన్‌లో టిక్కెట్ల కొరత

నిడదవోలు, మే 7—నిడదవోలు రైల్వే స్టేషనులో కొవ్వూరు వెళ్ళాలన్న, రైల్వే టికెట్లు లేక కొలదిరోజుల నుంచి ఎగువ స్టేషనులతో టిక్కెట్లు కొనుక్కొని ప్రయాణం చేయవలసి వస్తున్నది.

టికెట్లు లేకపోవటంవల్ల ప్రయాణీకులు అధిక వ్యయానికి లోనై బాలా ఇబ్బందులు పడుతున్నారు.

## ప్రగతి పథ నిర్మాణంలో ఇంజనీర్ల పాత్ర

### ప్రముఖమైనదని శ్రీ వెంగళరెడ్డి వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నర్సారావుపేట, మే 7 — జాతిసంపదను పెంపొందించే బ్రహ్మాండమైన ప్రాజెక్టుల, పరిశ్రమల నిర్మాణంలో ఇంజనీర్లు ప్రముఖపాత్ర నిర్వహిస్తున్నారని, అందనాలకు మించి ఖర్చుచేయకుండా పొదుపు పాటించి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత వారిమీద వున్నదని గుంటూరు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీ కె. వెంగళరెడ్డి చెప్పారు.

నర్సారావుపేట - మాచర్ల రహదారిలో నాగార్జున కుడి కాలువపై వల్లూరు తాలూకా అడిగొప్పుల గ్రామం సమీపంలో నిర్మించబడిన వంతెనకు ప్రారంభోత్సవంచేస్తూ శ్రీ వెంగళరెడ్డి నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో పాల్గొంటున్న ఇంజనీర్లు, ఇతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలు ఎంతో ఋణపడి వున్నారని అన్నారు.

నాగార్జునసాగర్ కుడికాల్వమీద నిర్మించబడిన వంతెనలలో ఇది మూడవది.

ఈ వంతెన ప్రారంభోత్సవం సందర్భంలో వంతెనసమీపంలో ఏర్పాటుచేయబడిన బహిరంగసభకు శాసనమండలి సభ్యులు శ్రీ బొజ్జా ఆదినారాయణ అధ్యక్షత వహించారు.

సూపరింటెండింగ్ ఇంజనీరు (విజయపురి నార్త్) శ్రీ ఎస్. వి. చలపతిరావు స్వాగతం చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ ఎస్.కె.ఎస్ హుస్సేన్ (కారంపూడి) సాంకేతిక వివరాలను చదివారు.

గుంటూరు జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మహమ్మద్ మొహిద్దీన్ కూడా ప్రసంగించారు. ఈ ఉత్సవానికి శ్రీయుతులు ఎ.ఎస్. శాస్త్రేశ్వరరావు, బి. కోటయ్య, కె. ఎ. ముద్రే, బి. గోపాలకృష్ణమూర్తి, వి. లోకనాథరావు, ఎం. సుబ్బయ్య, కె. శ్రీరామమూర్తి, బి. పుల్లికార్జునరావు, జె. రంగనాయకులు, ఎం శేషగిరిరావు తదితర ఇంజనీర్లు, ప్రాజెక్టు సిబ్బంది, అనేక మంది ప్రజలు హాజరయ్యారు. శ్రీ ఎస్. కె. ఎస్ హుస్సేన్ వందన సమర్పణ చేశాడు, కారంపూరి పి డబ్ల్యు డి. కాలనీలో విందు జరిగింది.

## హరిజనాభ్యుదయ కార్యక్రమాలు

### సమితులకు అప్పగించరాదని భట్లపెనమర్రు సభలో తీర్మానం

కూచిపూడి, మే 6—ఇక్కడకు సమీపంలోగల భట్లపెనమర్రులో ఇటీవల జరిగిన హరిజన సభకు శ్రీ పెడసనగంటి శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సేవాసమితి కార్యదర్శి శ్రీ జి. కృపాలిని సభను ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్‌లో హరిజన, వెనుకబడిన జాతుల ప్రజల అభ్యుదయ కార్యక్రమాలు నానాటికి దిగజారి పోతున్నాయని, ప్రభుత్వం ఈ పథకాన్ని విరమించి పరిస్తున్నదని సభలో వక్తలు విమర్శించారు.

హరిజన మహిళలలో విద్య, నాగరికతను ప్రోత్సహించి, పంచాయతీ సమితుల అధ్వర్యాన ఈ కృషి జరగనేరదని శ్రీమతి పి. కోటేశ్వరి అన్నారు.

హరిజనుల, వెనుకబడిన జాతుల అభ్యుదయాన్ని పంచాయతీ సమితులకు అప్పగించడంవల్ల వారికి తీరని అన్యాయం జరుగుతుందని ఈ విషయంలో తగిన మార్పులు చేయాలని తీర్మానించారు శ్రీ పావి ధర్మయ్య వందన సమర్పణ చేశారు.

## శ్రీకాకుళం మునిసిపల్ ప్రాథమికోపాధ్యాయ సంఘం

శ్రీకాకుళం, మే 7— శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం ముని సిపల్ ప్రాథమికోపాధ్యాయ ప్రథమ మహాసభ ఇటీవల ఇక్కడ శ్రీ మదనవాడ శంకరరావు అధ్యక్షతన జరిగింది.

జిల్లా సంఘం కార్యదర్శి శ్రీ మార్పు బాలకృష్ణమ్మ సంఘ కృషిని, రాష్ట్రస్థాయి సమస్యలను, వివరించారు

అధ్యక్షులు శ్రీ మదనవాడ శంకరరావు సంఘ బాధ్యతలు, కర్తవ్యాలను గురించి వివరించారు.

ఈ సంఘాన్ని జిల్లా, రాష్ట్ర సంఘాలకు అనుబంధించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు.

జిల్లా మహాసభ నిర్వహణలో పూర్తి బాధ్యత వహించి జయప్రదం చేయడానికి కూడా తీర్మానించారు.

తదనంతర ఈ క్రిందివారిని సంఘాన్ని ఎన్నుకొన్నారు. శ్రీయుతులు టి. కన్నయ్య (అధ్యక్షులు), పి. నరసింహస్వామి (కార్యదర్శి), టి. కృష్ణమూర్తి (కోశాధికారి) మరికొంతమంది సభ్యులు.

జిల్లా సంఘం కోశాధికారిగా శ్రీయుతులు యస్. వెంకటేశ్వరరావు, టి. యస్. రంగనాయకులు, అర్. గోపాలరావు, టి. కృష్ణమూర్తిగారిని ఎన్నుకొన్నారు.



ఇటీవల బందరులో జరిగిన శ్రీ నాదెళ్ల పురుషోత్తమ కవి శతవత్సర జయంత్యుత్సవం సందర్భంలో తీయబడిన చిత్రం. దీనిలో (ఎడమనుంచి కుడికి) శ్రీయుతులు బూర్గుల రామకృష్ణారావు, కాశీ కృష్ణాచార్యులు, నాదెళ్ల మేధా దక్షిణామూర్తి శాస్త్రి, జమ్మలమడక మాధవరామశర్మగారలు కలరు

## రాష్ట్రంలో వివిధ విద్యా సంస్థల వార్షికోత్సవాలు

విజయవాడ, మే 7— శ్రీ గోరాగారి మార్గ దర్శకత్వంలో పటమటలో ప్రారంభింపబడిన వాసవ్య విద్యాలయం ద్వితీయ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. మొదటి రోజున శ్రీ బి. నాగేశ్వరరావు, రెండవ రోజున డాక్టర్ కె. అప్పమాంబ ప్రధాన అతిథులుగా పాల్గొన్నారు. శ్రీయుతులు ఎల్. చిరంజీవిరావు, పాతూరి నాగభూషణం, బసవేశ్వరరావు గారలు సిల్లలకు విద్య గరపుటలో వాసవ్య విద్యాలయం అనుసరిస్తున్న నూతన పద్ధతులు బాల బాలికలను తక్కువగా తయారు చేస్తున్నాయి వి, ఈ విద్యాలయంలోని టీచర్లు విద్యార్థులను - ఉపాధ్యాయులు అనే తేడా లేకుండా మాతృప్రేమతో వ్యవహరిస్తున్నారని విద్యాలయాన్ని ప్రశంసించారు.

విద్యాలయ ప్రిన్సిపాల్ శ్రీమతి మైత్రి వార్షిక నివేదికను సమర్పించారు.

శ్రీ గోరా మాట్లాడుతూ "వాసవ్య"అంటే, వా - వాస్తవికత, స - సంప్రదృష్టి, వ్య - వ్యక్తిత్వం అనే సూత్రంపై పేరు పెట్టబడిందని, జీవితంలో ఈ మూడింటికి బాల్యంనుంచి అభివృద్ధిచేయాలని ఈ విద్యాలయం ఆశయమని అన్నారు. విద్యాలయం కొంత స్థిరపడితే వయోజన విద్యా శాఖకూడా నెలకొల్పాలని ఆకాంక్షిస్తున్నారు. శాస్త్రీయ దృష్టి, పౌర చైతన్యం అభివృద్ధి చేయుట ప్రణాళికాస్వామ్యంలో విద్యా విధానం ప్రధాన లక్ష్యం కావాలని ఆయన అన్నారు.

రెండు రోజులూ ప్రదర్శింపబడిన విద్యాసాలు, విచిత్రవేషాలు, నృత్య - నాటికా ప్రదర్శనలలో విద్యాలయంలోని ప్రతి బాలుడు, బాలిక ఏదో ఒక దానిలో పాల్గొన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ ఏదో బహుమతి ఇవ్వడంజరిగింది. డాక్టర్ అప్పమాంబ బహుమతులు నంచిపెట్టారు. "నూరేళ్ళ వరితయా" వరికలో ఉత్తీర్ణులైనవారికి శ్రీ గోరా ప్రమాణ పత్రాలు వితరణ చేశారు.

## కొత్తగూడెం

స్థానిక రామకృష్ణ హయ్యర్ సెకండరీ స్కూల్ వార్షికోత్సవం ఇటీవల నింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. కె. పర్లోండ్కర్ అధ్యక్షతన జరిగింది. నూతనంగా నిర్మించిన ఆడిటోరియమ్‌ను ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో పాదయాత్ర జరుపుతున్న మహాత్మా లేక ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో నల్లోండ్కర్ ప్రసంగిస్తూ, విద్యావ్యాప్తికి శ్రీ అగర్వాలా కటుంబం చేసున్న సేవను అభినందించారు.

పాఠశాల క్రీడోత్సవాలలో గెలుపొందిన వారికి శ్రీ నల్లోండ్కర్ బహుమతులు ప్రదానం చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు కూడా ఏర్పాటు చేశారు.

"శాకుంతలం" (సంస్కృతం) నాటకంలో ఒక అంకాన్ని విద్యార్థులు ప్రదర్శించారు. మరొక నాటికను హిందీలోను, చైనా దురాక్రమణకు సంబంధించిన "విజయయాత్ర" అనే తెలుగు నాటికను కూడా ప్రదర్శించారు.

కుమారి శకుంతల నృత్య ప్రదర్శన కూడా ఏర్పాటు చేశారు.

పాఠశాల కార్యదర్శి శ్రీ శ్రీనివాస అగర్వాల్ ప్రధానోపాధ్యాయులు శ్రీ వి. టి. ఎస్. రామారావు నివేదికను సమర్పించారు. అటల పోటీలలో ఈ క్రిందివారు గెలుపొందారు.

బాలురు (సీనియర్స్)లో పి. హెచ్. గోపాలరావు. జూనియర్స్‌లో రామదాసు, బాలికలు (సీనియర్స్)లో టి. శశావతి, జూనియర్స్‌లో హెచ్. ప్రభావతి గెలుపొందారు.

## శఖవరం

తూర్పు గోదావరి జిల్లా శంకవరంలోని పర్వత సత్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం గత 28 వ తేదీన శ్రీ కె. తిమ్మరాజు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కుంపాటి రామకృష్ణ నివేదిక సమర్పించారు.

రాష్ట్రపతి యస్. రాధాకృష్ణన్ చిత్రపటాన్ని అత్యధిక పరిస్థితిలో విద్యార్థుల పాత్రపై శ్రీ పర్వత గుర్రాజు ఆవిష్కరించారు అత్యధిక పరిస్థితిలో విద్యార్థుల పాత్రపై

జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీ ఎస్ దొరస్వామిరెడ్డి ప్రసంగించారు.

శ్రీయుతులు సి. హెచ్. కె. సోమనాథశర్మ, టి.వి సత్యనారాయణ, మాధవరావు, డి. వెంకటరమణయ్యకూడా ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి నరసింహారావు వివిధ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం చేశారు. వార్తా చిత్ర ప్రదర్శన జరిగింది.

## శ్రీకాకుళం

స్థానిక పి. ఎస్. ఎన్. మునిసిపల్ హైస్కూల్ చతుర్థ వార్షికోత్సవం 2వ తేదీన మునిసిపల్ చైర్మన్ శ్రీ ఎం. రామారావు అధ్యక్షతన జరిగింది. శ్రీయుతులు కె. బాబయ్య (జిల్లా విద్యాధికారి) వి. వి. ఎస్. తులసీరావు (హెచ్. ఎస్. ఎస్. స్కూల్ ప్రధానోపాధ్యాయుడు) పి. సీతారామయ్య (పేరెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు. ప్రసంగించారు "కన్యాశుల్కం" "మసయభ" లలో కొన్ని అంకాలు ప్రదర్శించారు. "కత్తుల వంతెన" నాటిక ప్రదర్శితమయింది. చైర్మన్ శ్రీ ఎం. రామారావు బహుమతి ప్రదానం చేశారు.

అబ్బాయిరావు, డి. త్రినాథరావు, కుమారి విజయలక్ష్మి, వి కుమారి, పి ఉషారాణి లకు బహుమతులు లభించినవి.

## కావూరు

నరసరావుపేట తాలూకా కావూరు వరిష్ట్ మిడిల్‌స్కూల్ ప్రథమ వార్షికోత్సవం శ్రీ బి. వేమారెడ్డి అధ్యక్షతను జరిగింది. పాఠశాల స్థలదాత శ్రీ నాయుడు ఆదెయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

శ్రీయుతులు శాస్త్రి వెంకటనరసయ్య, పి. వి. రమణారెడ్డి సభలో ప్రసంగించారు. శ్రీ ముత్తేవి శేషాద్రయ్యలు బహుమతులు నంచిపెట్టారు.

## ఆదోని

ఆదోని రాయలసీమ మిల్స్‌వారి ప్రాథమిక పాఠశాల దశమ వార్షికోత్సవం మిల్లు ఆవరణలో జరిగింది. మిల్స్ కార్యదర్శి శ్రీ సీతారి నాగప్ప పాఠశాల నివేదిక చదివారు. డిప్యూటీ కలెక్టర్ శ్రీ కె వెంకటరెడ్డి సభకు అధ్యక్షత వహించారు.

మిల్స్ చైర్మన్ శ్రీ మాదాని సోమప్ప బహుమతులు నంచిపెట్టారు. పాఠశాల విద్యార్థులు నృత్య నాటికలు ప్రదర్శించారు.

## మంచిర్యాల

మంచిర్యాల జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవం శ్రీ ఎం. అర్జునరావు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ రామమూర్తి నివేదిక చదివారు. శ్రీ ఎస్ ఎల్. కాంతం సభను ప్రారంభించారు.

శ్రీయుతులు ఎ. రమణనాయకులు, నారాయణరావు, శేషగిరిరావు (పరిషత్ డిప్యూటీ కార్యదర్శి), టి. యు. వో. గారలు ప్రసంగించారు. విద్యార్థి యూనియన్ కార్యదర్శి దక్షిణామూర్తి నివేదికను చదివారు.

## పేరకలపూడి

పేరకలపూడి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ ఎం. సుబ్బారావు జెండా ప్రతిష్ఠావన చేశారు. ఈమని సమితి అధ్యక్షులు శ్రీ పి. శ్రీరాములు సభకు అధ్యక్షత వహించారు.

ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. కృష్ణమూర్తి వార్షిక నివేదిక చదివారు. శ్రీయుతులు సంజీవరావ్ కొండపిటి వెంకటకవి, జి. వెంకటేశ్వరరావు ప్రసంగించారు. ఏక ఒక కుమార్తె వున్నారు.

## కురుపాం

కురుపాం హైస్కూల్ పూర్వ విద్యార్థి సంఘం ప్రథమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది, ఈ సందర్భంలో పూర్వ విద్యార్థులకు అటలు, పాటల విషయంలో పోటీలు జరిగాయి.

పాఠశాల విద్యార్థులు, అధ్యాపకులు క్రమదానంతో నిర్మించిన బహిరంగస్థల వేదికకు శాసన సభ్యులు శ్రీ చంద్ర చూడామణి దేవ్ ప్రారంభోత్సవం చేశారు. శ్రీ లచ్చిరెడ్డి జోగినాయుడు సభకు అధ్యక్షత వహించారు.

ఈ సమయంలో పూర్వవిద్యార్థి సంఘం బహుమానం పథకి రు. 116 చిరాలాలు వత్తాయి.

శ్రీయుతులు పి బాలకృష్ణ, ఎస్. ఎల్. నారాయణ మూర్తి, అర్. సూర్యనారాయణ, యు సుబ్రహ్మణ్యం గారలు ప్రసంగించారు.

## డాక్టర్ అంబేద్కర్ జయంతి

### రుద్రవరంలో సభ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

బందరు, మే 7—బందరుకు సమీపంలో నున్న రుద్రవరం గ్రామంలో డాక్టరు అంబేద్కర్ జయంత్యోత్సవం గుంటూరు సుబ్బారావు అధ్యక్షతను జరుపబడింది.

శ్రీ యుతులు కనకవల్లి ఆంజయ్య, లంకిపల్లి గోపాలరావు తదితరులు అంబేద్కర్ జీవిత విశేషాలు వివరించారు.

అటలతో గెలుపొందినవారికి శ్రీ కె. ఆంజనేయ బహుమతులు వంచారు. అంబేద్కర్ చిత్ర పటాన్ని గ్రామవీధులగుండా మేళతాళములతో ఊరేగించారు.

శ్రీ కందర్ల లోకనాథం వందన సమర్పణ చేశారు.

### అనంతపురంలో సభ

డాక్టర్ అంబేద్కర్ జన్మదినోత్సవం సోషల్ వెల్‌ఫేర్ క్లబ్ ఆధ్వర్యాన జరిగింది. మునిసిపల్ చైర్మన్ శ్రీ ధూలిపాటి నరసింహారావెట్టి అధ్యక్షత వహించారు క్లబ్ కార్యదర్శి శ్రీ యం. హనుమంతప్ప వివేదికను సమర్పించారు. రిటైర్డు కలెక్టర్ శ్రీ యస్. యాగంటి అంబేద్కరు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ గొంది నాగయ్య లైబ్రరీకి ప్రారంభోత్సవం చేశారు. శ్రీయుతులు చిన్న వెంకటరామయ్య, స్వామి రామతీర్థానంద టి. చెన్నప్ప, యస్. జయరామరెడ్డి కూడా ఉపన్యసించారు. శ్రీ నెట్టేకల్ వందన సమర్పణ చేశారు.

## కన్నెగండ్ల గ్రామంలో సంగీత విద్వాంసునకు సన్మానం

పెద్దకూరపాడు, మే 7—నరసరావుపేట వాస్తవ్యులు శ్రీ వలగుంట సీతారామయ్యగారికి 25 వ తేదీన కన్నెగండ్ల గ్రామంలో సన్మానం జరిపారు. సభకు శ్రీ దందు చినవెంకయ్య అధ్యక్షత వహించారు. శ్రీ సీతారామయ్యగారి సంగీత సేవ విరువ మానమని శ్రీ వి. వెంకటేశ్వర్లు వివరించారు. వారి సంగీత సేవా ఋణ విమోచనకు వారికి ఆంధ్ర నాటక అకాడమీలో సభ్యత్వం యివ్వాలని సభలో తీర్మానించారు.

గ్రామ ప్రజల సహకారంతో సమాలు చేయబడిన నూటనదహారు రూపాయలు, వందిత శాలువ శ్రీ భట్టు వెంకటేశ్వరరావు శ్రీ సీతారామయ్యగారికి బహూకరించారు.

## నాలుగున్నర లక్షల సరుకు అదృశ్యం

### మైసూరు ప్రభుత్వ గిడ్డంగిలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, మే 7— బెంగళూరు దివిజన్‌కు చెందిన మైసూరుప్రభుత్వ పి. డబ్లు. డి స్టోర్సులో 12 వేల సిమెంట్ మూటలు, 270 టన్నుల ఉక్కుసామాను మాయమైనట్టు ఇటీవల బయట పడిందట.

మాయమైన సరుకు విలువ 4½ లక్షల రూపాయలవరకు వుంటుందట.

రైల్వే గూడ్సు షెడ్డునుంచి స్టోరుకు తీసుకొనే సమయంలోనే ఈ సరుకు మార్గమధ్యంలోనే మాయమైనట్టు తెలుస్తున్నది.

దీనిలో నలుగురు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ఒక అకౌంటెంటు, ఒక గుమాస్తా వున్నట్టు అనుమానించబడుతున్నది. ఈ విషయంలో వివరణ సాగించడానికి ప్రత్యేకాధికారిని నియమించగలరని తెలుస్తున్నది.

## మైసూరు జిల్లాలో ఆత్మహత్యలు

### సంవత్సరానికి నూరు వరకు జరుగుతున్నాయట

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, మే 7— మైసూరు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ బ్రాన్ సంగ్రహించిన నేరాలను గురించిన భోగట్టా ప్రకారం మైసూరు జిల్లాలో సంవత్సరానికి సగటున నూరు ఆత్మహత్యలు జరుగుతున్నట్టు తేలింది.

ఆత్మహత్యలకు పాల్పడిన వారిలో అధిక భాగం భగ్నప్రేమికులు, పరీక్షలలో తప్పిపోయినవారేనట.

## శ్రీ మంచాల సూర్యనారాయణకు మాతృ వియోగం

రాజమండ్రి, మే 7— స్థానిక మెజస్టిక్, లక్ష్మీ థియేటర్ పార్టనర్, ప్రముఖ కాంగ్రెసువాది శ్రీ మంచాల సూర్యనారాయణగారి మాతృదేవి అత్తవమాంబగారు (వయస్సు 80 సంవత్సరాలు) మూడవ తేదీ రాత్రి స్వర్గస్థులయారైంది. దుఃఖ సాగరంలో మునిగివున్న వారి కుటుంబానికి, అనేకమంది బంధు మిత్రులు వచ్చి సానుభూతి తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యదర్శిగా ఇటీవల నియమింపబడిన శ్రీ కోట పున్నయ్య

## భూదానోద్యమం మహోత్కృష్టత

### విజయవాడలో శ్రీ గోరా వివరణ

విజయవాడ, మే 7— భూదాన ఉద్యమం ఒకానొక సంతోషకరమైన సంఘటన నుంచి ఆరంభమైనదైనా, గాంధీజీ నూచించిన నిర్మాణకార్యక్రమం మూలసూత్రాన్ని వికసింపజేయుటచేత త్వరలోనే ప్రపంచ దృష్టిని ఆకర్షించినదని, వినోబాజీ గొప్ప తాత్వికుడు, ఎందితుడు అగుటచేత దానశీలం సాంఘిక సామ్యతత్వం తెలుపు తత్వశాస్త్రాన్ని, సాహిత్యాన్ని ఈఉద్యమం చాలా అభివృద్ధిచేసిందని ఇటీవల భూదానోద్యమం పుష్కరకాలం పూర్తిచేసుకున్న సందర్భంలో స్థానిక సర్వోదయ కార్యకర్తలు లోగడ కంటె ఎక్కువగా రాజకీయ దృష్టితో ఆలోచించాలని శ్రీ గోరా విజ్ఞప్తిచేశారు.

శ్రీ లజపం ప్రసంగిస్తూ గత ఒకటిన్నర దశాబ్దాలోను స్వాతంత్ర్యంపొందిన ఆసియా ఆఫ్రికా దేశాలలో స్వాతంత్ర్య ప్రాప్తి వరకూ వున్న జాతీయదృష్టి స్వాతంత్ర్య సాధనానంతరం పాశిక దృష్టిగా మారిపోయిందని, వాటికి మార్గదర్శిగా ముందు భారత దేశంలో పాశిక ప్రయోజనాలకోసం, పనిచేసే సంకుచిత నాయకత్వానికి భిన్నంగా జాతీయ నాయకత్వాన్ని పెంపొందించవలసిన బాధ్యత సర్వోదయోద్యమం మీద వున్నదని అన్నారు.

అధ్యక్షులతమ ప్రసంగంలో నేడు దేశానికి నిస్వార్థ సేవకులు కావాలని, భూదానోద్యమం అట్టి సేవకులను తయారు చేస్తున్నదని అన్నారు.

శ్రీ పట్టిసోటి రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

## శ్రీ గొర్తి కృష్ణమూర్తికి శ్రీకాకుళంలో సన్మానం

శ్రీకాకుళం, మే 7—స్థానిక ఉపనిషత్ మందిర్. వేద పాఠశాల పదయుక్త అధ్వర్యాన ఇటీవల నూరు రోజులపాటు శంకర జయంతి జరిగింది.ఆఖరి రోజున ఆయుర్వేద జ్యోతి శాస్త్ర పండితులు శ్రీ గొర్తి కృష్ణమూర్తికి సన్మానం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ ఎస్. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు.

శ్రీ పి. సీతారామయ్య శ్రీ కృష్ణమూర్తి గారికి నూతన వస్త్రాలు యిచ్చి సత్కరించారు. శ్రీయుతులు ఎం. అప్పన్నశాస్త్రి, ఎ. వెంకటరమణ, ఎ. ఎల్. నారాయణదాసు, డి. నరసింహమూర్తి ప్రసంగించారు.

శ్రీ ఎస్. వాసుదేవరావు వేద పఠనం గావించారు.

శ్రీ కృష్ణమూర్తి 75 వ జన్మదినోత్సవం సందర్భంగా ఈ సన్మానం జరిగింది.

## ఒంగోలులో కవి సన్మానం

ఒంగోలు మే 7— కవిశేఖర శ్రీ గద్దలపోసెస్ కవికి ఒంగోలు తాలూకా క్రైస్తవ మహాసభవారు ఇటీవల సన్మానం జరిపారు. సభకు శ్రీ కపిశంకరస్వామిదాసు అధ్యక్షత వహించారు. కవికి, రత్నకవి సన్మాన పత్రం సమర్పించారు.

సభాధ్యక్షులు కవికి నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీయుతులు కె. దేవిడ్, ఎం. జాన్సు, జి. రాజ్కుమారరావు, ఎం. లక్ష్మణ కవి తాము రచించిన పద్యాలను కవికి సమర్పించారు. ఈ సందర్భంలో కవికి "కవి మార్తాండ" బిరుదు ప్రదానం చేశారు.

తమకు జరిగిన సన్మానానికి కవి ఉచిత రీతిని సమాధానం చెప్పారు.

## ధనవాడ బ్లాకులో దళపతుల శ్రమదానం

మహబూబ్‌నగర్, మే 7— దన్‌వాడ బ్లాక్ దళపతుల సమితి అధ్యక్షుడు శ్రీ పి. నరసిరెడ్డి, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ గులాం అహమ్మద్‌ఖాన్‌ల అధ్వర్యాన గండిపడిన ఒక చెరువు మరమ్మతు పనిలో పాల్గొన్నారు.

గ్రామీణ రక్షణ బ్యాంకివారు కూడా గండ్లు పడ్డ చెరువుల మరమ్మతు కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# ఆకాశవాణి

## గురువారం, మే 9

(శక 1885 వైశాఖ 19)

### విజయవాడ

357.1 మీ (840 కిలో సై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని: రవీంద్ర గీతావళి, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 నేటి విశేషం, 7-20 తరంగం 7-30 పోలవరపు రామచంద్రరావు: వేణువు, 8-00 ఆంగ్లమున వార్తలు, 8-15 దేశభక్తి గేయాలు, 8-30 కిర్కాశీ ఎస్. గోవిందరాజన్. మ॥ 12-30 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుంచి రిలే) 1-00 పోలవరపు రామచంద్రరావు: వేణువు, 1-30 భారతదేశం - చైనాతీరం: రూపకం, 1-50 తెలుగులో వార్తలు, సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తెలుగులో వార్తలు, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 ప్రసంగం, (హైదరాబాద్ నుంచి రిలే) 7-45 రాగం తానం. పల్లవి (మద్రాసు నుంచి రిలే), 8-30 రేడియో న్యూస్ రీల్ (ఢిల్లీ నుంచి రిలే) 8-41 లలిత సంగీతం, 8-55 నేటి విశేషాలు, 9-00 ఆంగ్లమున వార్తలు 9-30 సన్న్యాసి ఉపగుప్త-రూపకం (హైదరాబాద్ నుంచి రిలే) 10-00 సంగీత రూపకముల నుంచి పాటలు, 10-15 నవరతన: కె. ఎమ్. సౌందర్యవల్లి కృతులు, ఎస్. గోపాలరత్నం, 10-30 ఆంగ్లమున వార్తలు, 10-35 వాతావరణ సూచన, జనగణ మన ప్రసార సమాప్తి.

### హైదరాబాద్-బి

405.4 మీ (740 కిలో సై)

ఉ॥ 6-30 మంగళవాద్యం, 6-35 కార్యక్రమ వివరణ 6-45 ఆంగ్లంలో వార్తలు, 6-45 భక్తిరంజని, (విజయవాడ నుంచిరిలే) 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తెలుగులో వార్తలు, 7-15 ప్రముఖాంశం, 7-20 హిందూస్థానీ సంగీత శకలం, 7-30 లలిత సంగీత్: ఎమ్. వెంకట గోపాలం, 7-45 వేణువు: విలయ విద్వాంసుడు, 8-00 ఆంగ్ల

ఫోను నెం: 70 గ్రామ్స్: "మెడికల్"

కాకతీయ వైద్య కళాశాల
వరంగల్, ఆంధ్రప్రదేశ్

1963, జూన్ / జులై నుంచి ప్రారంభమగు ఆరు సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎం.బి.బి.ఎస్. కోర్సు ప్రథమ సంవత్సరం/ద్వితీయ సంవత్సరం తరగతులలో ప్రవేశం.

ఆంధ్రప్రదేశ్‌లో నివసించు వారిమంటి పై కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరబడుచున్నవి. ఆరు సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎం. బి. బి. ఎస్. కోర్సు. ప్రథమ సంవత్సరం తరగతిలో సీట్లు ఈ క్రింది విధంగా కేటాయించబడినవి :

| | | |
|---|---|---|
| తెలంగాణా | .... | 96 |
| ఆంధ్ర | .... | 12 |
| భారత ప్రభుత్వం ఎన్నిక చేసిన వారికి | ... | 12 |
| మొత్తం | | 120 |

1. ఆరు సంవత్సరాల ఇంటెగ్రేటెడ్ ఎం. బి. బి. ఎస్. కోర్సులో ప్రథమ సంవత్సరం.

అర్హతలు :

1. భౌతిక, జీవశాస్త్రాలతో పి. యు. సి./హెచ్. ఎస్. సి. (బహుశాఖ సాధక)లో ఉత్తీర్ణులయి వుండాలి.

లేక

2 భౌతిక, జీవశాస్త్రాలతో సీనియర్ కేంబ్రిడ్జి పరీక్షలో ఉత్తీర్ణులయి వుండాలి

లేక

3. ఇందుకు సరిసమానంగా ఉస్మానియా విశ్వవిద్యాలయంచే గుర్తింపబడిన ఏ ఇతర పరీక్షలో నైనా ఉత్తీర్ణులయి వుండాలి.

వయస్సు :

31-10-1963 తేదినాటికి అభ్యర్థికి 16 సంవత్సరాలు పూర్తియయి వుండాలి మరియు 21 సంవత్సరాలు మించి వుండరాదు.

2.-రెండవ సంవత్సరం ఇంటెగ్రేటెడ్ ఎం. బి. బి. ఎస్. కోర్సు (క్యాజుయల్ వేకెన్సీస్)

అర్హతలు :

1. భౌతికశాస్త్రం, రసాయనికశాస్త్రం మరియు ప్రకృతిశాస్త్రం (జీవశాస్త్రం) తో ఇంటర్మీడియెట్ పరీక్షలో ఉత్తీర్ణులయివుండాలి.

లేక

2. ప్రీ-మెడికల్ పరీక్షలో ఉత్తీర్ణులయి వుండాలి.

లేక

3 ఉస్మానియా విశ్వవిద్యాలయంచే గుర్తింపబడిన ఇందుకు సమానమయిన ఏ ఇతర పరీక్షలలోనైనా ఉత్తీర్ణులయి వుండాలి.

లేక

4. బి. ఎస్‌సి. లేక ఎం ఎస్‌సి. పరీక్షలలో ఉత్తీర్ణులయిన అభ్యర్థులు కూడా దరఖాస్తులు పంపవచ్చు. అయితే మొదటి ఎం. బి. బి ఎస్. పరీక్షకు హాజరయ్యే ముందు వారు ఉమ డిగ్రీ పరీక్షలో అభ్యసించిన సబ్జెక్టు (భౌతికశాస్త్రం, రసాయనికశాస్త్రం లేక జంతుశాస్త్రం లేక వృక్షశాస్త్రం) పూర్తి చేయవలసి వుంటుంది.

వయస్సు :

31-10-1963 వ తేదీనాటికి అభ్యర్థికి 17 సంవత్సరాలు పూర్తి అయి వుండాలి. మరియు 22 సంవత్సరాల వయస్సు దాటి వుండరాదు.

నోట్: ప్రథమ, ద్వితీయ ఇంటెగ్రేటెడ్ కోర్సుల రెంటికి :

1. ఒకే పర్యాయం అర్హతగా నిర్దేశించిన పరీక్షలో ఉత్తీర్ణులయి వుండాలి పార్టులు వారీగా పరీక్షను పూర్తిచేసినవారు అర్హులు కారు.
2. తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చు అభ్యర్థులు సైన్స్ సబ్జెక్టులో కనీసం 45 శాతం మార్కులు పొంది వుండాలి మరియు మిగిలిన ఆంధ్రప్రదేశ్ సీమల నుంచి వచ్చు అభ్యర్థులు సైన్స్ సబ్జెక్టులో 50 శాతం మార్కులు పొందివుండాలి.

మిగిలిన వివరాలను రు.3/-లను ఎం ఓ. ద్వారా లేక ప్రిన్సిపాల్‌కు వరంగల్ పోస్టాఫీసు వద్ద చెల్లించే విధంగా ప్రత్యేకం ఇండియన్ పోస్టల్ ఆర్డర్‌ను, 9" × 4" స్వీయ చిరునామా గ్రాసిన రిజిస్ట్రేషన్ పోస్టేజి కలిగిన కవరును జతపరచి పంపిన లభించే ప్రాస్పెక్టస్ మరియు అప్లికేషన్ ఫారంల ద్వారా తెలుసుకోవచ్చు.

పూర్తి చేసిన అప్లికేషన్ ఫారంలు స్వీకరించడానికి 1963 జూన్ 15 తుది తేది

ప్రిన్సిపాల్.

## ఏజంటు కావలెను

ఆదిలాబాద్ జిల్లా మంచిర్యాలలో మా "ఆంధ్రజ్యోతి" దినపత్రికను తమ స్వంత బాధ్యతపై విక్రయించుటకు ఏజంటు కావలెను.

సర్క్యులేషన్ మేనేజర్,
"ఆంధ్రజ్యోతి"

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2
Editor: Narla Venkateswararao

## కాజీపేటలో రక్షణ దినోత్సవాలు

### అభ్యుదయ కళా సమితిచే

కాజీపేట, మే 7—స్థానిక అభ్యుదయ కళాసమితి (రైల్వే సిబ్బంది) వారు ఏర్పాటు చేసిన రక్షణ దినోత్సవాలను ప్రారంభిస్తూ, సికిందరాబాద్ రైల్వే డివిజన్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. పి సింగ్ ఈడివిజన్‌లో రక్షణవిధికి సెంట్రల్ రైల్వేలో అన్ని డివిజన్‌లలో కంటే ఎక్కువ మొత్తం రు 1,61,000 సేకరించినట్లు చెప్పారు.

నిధి సేకరణకు సిబ్బంది తనవంతు ఉత్సాహాన్ని ఆయన ప్రశంసించారు.

అభ్యుదయ కళాసమితి వారుక ప్రదర్శన ద్వారా సేకరించిన రు 2 500 లు కలెక్టర్ ద్వారా శ్రీ సింగ్‌కు సమర్పించారు. ఈ సభకు వరంగల్ జిల్లా కలెక్టర్ శ్రీ విజయమూరి శ్రీనివాసాచారి అధ్యక్షత వహించారు.

కళా సమితి అధ్యక్షులు శ్రీహరిరావు స్వాగతం చెప్పారు. శ్రీ టి పి జె జిమన్ సమితి నివేదికను సమర్పించారు. "అమరవీరులు" (బ్రిగేడియర్ హోషియార్ సింగ్ వీర చరిత్ర) అను నాటికను రచించిన శ్రీ యెనముల రామచంద్రరావుకు యోగ్యతా పత్రం ప్రదానం చేశారు.

శ్రీ సి. హెచ్. రామారావు నిర్వహణలో కింద నాటికలు ప్రదర్శించారు కుమారి పి ఎస్. లక్ష్మి భరత నాట్యం ప్రదర్శించారు. శ్రీ ఎం. ఎస్. రావు వందన సమర్పణ చేశారు కాజీపేట రైల్వే స్టేషన్ మాస్టర్ శ్రీ నరసింహారావు సమితి కళాకారులను పరిచయం చేశారు.

## పిఠాపురం పూర్వ విద్యార్థి సంఘం

పిఠాపురం, మే 7— పిఠాపురం హైస్కూల్ పూర్వ విద్యార్థుల సంఘ సమావేశం శ్రీ ఎం. వి యస్. వర్మ అధ్యక్షతన శ్రీ కన్యకా పరమేశ్వరీ పత్రంలో జరిగింది. శ్రీ కోకా లక్ష్మీకాంతారావును ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకొని, పూర్వ విద్యార్థి సంఘం మే 10 11 తేదీలలో జరపడానికి తీర్మానించారు.

న్యూఢిల్లీలో ఇటీవల "ధన్యజీవులు" గ్రంథావిష్కరణ జరిగిన సందర్భంలో రచయిత్రి శ్రీమతి కె లక్ష్మి రఘురామయ్య, గ్రంథావిష్కరణ జరిపిన కేంద్ర మంత్రిణి శ్రీమతి లక్ష్మీమీనన్, ఆరోగ్య శాఖ డిప్యూటీ మంత్రి డాక్టర్ డి.ఎస్. రాజు, కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ సంజీవయ్య, కేంద్ర మంత్రి శ్రీ హుమయూన్ కబీర్, శ్రీ లంక సత్యం

## ఉద్యోగులు - ఉద్యోగాలు

హైదరాబాద్, మే 7— శ్రీ ఎం. ఎ కలెక్టర్ పెర్సనల్ అసిస్టెంట్‌గా పియ అన్వారీకి 15 రోజులు సెలవు మంజూరు మించారు.

శ్రీ కె. రంగారావుకు 13 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ డి సత్యనారాయణరావుకు 1నెలా 15 రోజులు సెలవు మంజూరు చేశారు.

శ్రీ హసనుద్దీన్ అహమ్మద్‌ను వరంగల్ మహమ్మద్ మహమూద్ అలీని రెవిన్యూ బోర్డులో అసిస్టెంట్ సెక్రటరీగా నియమించారు.

శ్రీ బి భూషణంను కడపజిల్లా కలెక్టర్ పెర్సనల్ అసిస్టెంట్‌గా నియమించారు.

శ్రీ పి. ఎ మీనన్‌ను అనంతపురం కలెక్టర్ పెర్సనల్ అసిస్టెంట్‌గా నియమించారు.

శ్రీ మీర్‌లియాఖత్ అలీఖాన్‌ను అనంతపురంలో మిడ్ పెన్నార్ రెగ్యులర్ స్కీమ్‌లో స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (లాండ్ ఎక్విజిషన్)గా నియమించారు.

శ్రీ సి రామచంద్రారెడ్డికి 13 రోజులు సెలవు మంజూరుచేశారు.

శ్రీ బి. ఈశ్వరప్పను అనంతపురం జిల్లాలో సెకండ్‌క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ టి. సి పాండురంగంను పశ్చిమ గోదావరి జిల్లాలో థర్డ్‌క్లాస్ మేజిస్ట్రేటుగా నియమించారు.

శ్రీ ఎ. రామకృష్ణన్‌ను సెలవునుంచి వచ్చాక. హైదరాబాద్ సెంట్రల్ కోఆపరేటివ్ యూనియన్‌లో డిప్యూటి రిజిస్ట్రార్‌గా నియమించారు.

శ్రీ పి బ్రహ్మానందంను శ్రీకాకుళంలో జిల్లా కో-ఆపరేటివ్ ఆడిట్ ఆఫీసర్‌గా నియమించారు.

శ్రీయుతులు ఎ. శివరామస్వామి, సి హెచ్. ప్రసాదరావులను శ్రీకాకుళం జిల్లాలో ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీయుతులు ఎస్. సత్యనారాయణ, బి ఎస్. శాస్త్రి ఎస్. రాజగోపాలం, కందుకూరి వెంకట నరసింహంచెట్టి, పుష్పాల సూర్యారావు, మండవల్లి సుబ్బారావు, శ్రీమతి వంగా చిట్టెమ్మగారలను శ్రీకాకుళం జిల్లాలో థర్డ్‌క్లాస్ మేజిస్ట్రేటులుగా నియమించారు.

శ్రీ ఎం. కె. శాస్త్రికి 20 రోజులు సెలవు మంజూరు చేశారు.

హిందూ ధేనాదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ శ్రీ వి లక్ష్మయ్య వదనీ శాలాన్ని గత 2 వ తేదీనుంచి మరో ఏడాది పొడిగించారు.

శ్రీ వి. కామేశ్వరరావును విశాఖపట్నంలో స్పెషల్ తహశీల్దార్ (రైల్వేస్, లాండ్ ఎక్విజిషన్)గా నియమించారు

శ్రీ వి. నాగభూషణరావుకు 21 రోజులు సెలవు మంజూరుచేశారు.

శ్రీ సి. వి. శంకరరావుకు 30 రోజులు సెలవు మంజూరుచేశారు.

శ్రీ సయ్యద్ హుస్సేన్‌ను సెలవు నుంచి వచ్చాక. భీమవరం మూనిసిపల్ కమిషనర్ స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు.

డాక్టర్ అబ్దుల్ హసన్‌సిద్దికీని ఉస్మానియా మెడికల్ కాలేజికా ప్రిన్సిపిల్స్ అండ్ ప్రాక్టిస్ ఆఫ్ మెడిసిన్ ప్రొఫెసర్‌గా ఖరారు చేశారు.

డాక్టర్ సి శ్రీరామచంద్రరావును ఆంధ్రప్రదేశ్ మెడికల్ సర్వీసెస్‌లో డిప్యూటి డైరెక్టర్‌గా నియమించారు.

శ్రీ వి. కె రావును పబ్లిక్ వర్క్స్‌శాఖలో స్పెషల్ సెక్రటరీగా నియమించారు.

శ్రీ ఎస్. ఆజంఖ్వాజాను కర్నూలు జిల్లా కలెక్టర్‌గా నియమించారు

శ్రీ గురుదాస్‌ను హోంశాఖలో డిప్యూటి సెక్రటరీగా నియమించారు.

శ్రీ ఎం. చంద్రమోహనరెడ్డిని ఆరోగ్యం, గృహనిర్మాణం, మూనిసిపల్ పరిపాలనా శాఖలో డిప్యూటిసెక్రటరీగా నియమించారు

శ్రీ టి. వేదాంతం కంట్రోల్డ్ కమోడిటీస్ డైరెక్టర్‌గా నియమించారు.

శ్రీ ఎస్. ఎస్. ఎ. హషామీని సాధారణ పరిపాలనా శాఖలో డిప్యూటి సెక్రటరీగా నియమించారు.

శ్రీ భరతశర్మను ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా నియమించారు.

## విద్యుచ్ఛక్తి ప్రసారానికి అవరోధం

### రిట్రెంచ్ చేయబడిన సిబ్బందికి సంబంధంలేదని కార్మిక నాయకుల ప్రకటన

అనంతపురం, మే 7—గత 25, 26 తేదీలలో విద్యుత్శక్తి ప్రసారం నిలచిపోవడానికి విద్యుచ్ఛక్తిశాఖలో రిట్రెంచి చేయబడిన సిబ్బంది బాధ్యులని చేశారు ఆరోపణలు సత్యదూర మయినవని, ఐ. ఎన్. టి. యు. సి ఆంధ్రప్రదేశ్ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ వేదుల జగన్నాథరావు శ్రీయుతులు ఎం పాపారావు (నేషనల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ తరుపున కార్యదర్శి) జి వి. సుబ్బారావు (నేషనల్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ ప్రాంతీయ కార్యదర్శి) ఒక ప్రకటనలో అందించారు

కేరళలో జరిగిన మూడు ఉప ఎన్నికల ఫలితాలను 18 తేదీన ప్రకటించగలరని తెలుస్తున్నది వార్త

# యానాం బ్లాకుకు శ్రీ బి.ఎస్. మూర్తిచే ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, మే 7—

ప్రజలు భాష, ప్రాంతీయ దురభిమానాలకు తావివ్వరాదని, భారతీయులంతా ఒకటేననే భావంతో మెలగాలని కేంద్ర సమాజాభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి యానాంలో సమాజాభివృద్ధి బ్లాక్‌కు ప్రారంభోత్సవం చేస్తూ ఉద్బోధించారు.

శ్రీ బి. ఎస్. మూర్తి మొన్న ఇక్కడకు 16 మైళ్ళలో వున్న మాజీ-ఫ్రెంచి వలస యానాంలో సమాజాభివృద్ధి(డీవిఎస్) బ్లాక్‌కు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో ఏర్పాటు చేయబడిన ప్రత్యేకోత్సవానికి పుదుచ్చేరి రాష్ట్ర రిలీఫ్ కమిషనర్ శ్రీ ఎస్. కె దత్త అధ్యక్షత వహించారు

యానాం ఎడ్మినిస్ట్రేటర్ శ్రీ ఎస్ రామలింగం ఆహూతులకు, మంత్రికి స్వాగతం చెప్పారు.

డిప్యూటీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ప్రసంగిస్తూ వత్తకాలకు దబ్బు ప్రధానం కారాదని. ప్రజల దృక్పథంలో మార్పు రానిచో విముక్తి లేదని స్పష్టం చేశారు. వెనుకబడినతనం భారతీయులలో విభేదాలకు కారణమని ఆయన అన్నారు. నిరక్షరాస్యతను నిర్మూలించి, నైతిక విలువలను స్థాపించడం ప్రస్తుత కర్తవ్యమని శ్రీ మూర్తి వివరించారు. దక్షిణాది రాష్ట్రాలకు యానాం బ్లాక్‌ను ఆదర్శంగా తయారుచేయవలసిందిగా శ్రీ మూర్తి ఉద్బోధించారు. యానాంలోని రాజకీయాలను గురించి ప్రస్తావించి, ఎవరు అధికారంలో వున్నప్పటికి యానాంలో పరిస్థితులు మెరుగు పరచవలసిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

పుదుచ్చేరి రాష్ట్ర గ్రామాభ్యుదయ మండలికి చెందిన శ్రీ పి షణ్ముఖం ప్రసంగిస్తూ యానాం వంటి ఒక్క గ్రామాన్ని ప్రత్యేకంగా సమాజాభివృద్ధి కేంద్రం ఇచ్చినందుకు శ్రీ మూర్తిని అభినందించారు.

పుదుచ్చేరి శాసన సభలో యానాం ప్రతినిధి శ్రీ కామిశెట్టి, ఎస్. పి. నాయుడు ప్రసంగిస్తూ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేయడంలో ప్రభుత్వానికి సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

తూర్పు గోదావరి జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి మాట్లాడుతూ, బ్లాకు పొందినందుకు యానాం ప్రజలను తోడ్పడ గలనని సమాధానం చెప్పారు.

అభినందించారు ఆహారోత్పత్తి పెంచవలసిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

కలెక్టర్ డాక్టర్ రాం కె సేన్ ప్రసంగిస్తూ శ్రీ బి. ఎస్. మూర్తి కృషి ఫలితంగా యానాంకు బ్లాక్ ఏర్పాటయినదని చెప్పారు.

శ్రీ ఎస్. కె. దత్తా ప్రసంగిస్తూ ప్రజలు తమ సమస్యలను అధికారుల సహాయంతో పూర్తిచేసుకొనడమే సమాజాభివృద్ధి పథకం లక్ష్యమని చెప్పారు శ్రీ బి. ఎస్. మూర్తి కృషివల్ల యానాం బ్లాక్‌గా ఏర్పాటయినదని చెప్పారు.

యానాం బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీ ఎం. సదానందం వందన సమర్పణ చేశారు. స్థానిక శ్రీ జేంకటేశ్వర కళా సమితివారు రాజమండ్రికి చెందిన శ్రీ పి ఎస్. మూర్తి బృందంవారి నాట్య ప్రదర్శన ఏర్పాటు చేశారు

## కాంగ్రెస్ అధ్యక్షునికి రాజకీయ బాధితుని మెమొరాండం

విజయనగరం, మే 7 — అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ దామోదరం సంజీవయ్య ఇటీవల ఇక్కడకు వచ్చిన సందర్భంలో రాజకీయ బాధితుడు శ్రీ గోకా తమ్మయ్య నాయుడు ఒక వినతి పత్రం సమర్పించారు

తనకు మంజూరు చేసిన భూమిని వెంటనే తనకు అప్పగించవలసి మే 20 వ తేదీనుంచి తాను అమరణ నిరశన దీక్ష ప్రారంభించ సంకల్పించినట్లు శ్రీ తమ్మయ్య నాయుడు కాంగ్రెస్ అధ్యక్షుడికి తెలియ జేశారు

శ్రీ నాయుడు వయస్సు ప్రస్తుతం 80 సంవత్సరాలు. శ్రీ సంజీవయ్య వినతి పత్రంలో కోరిన దానిని సానుభూతితో పరిశీలించి తగు సహాయం చేయడానికి సిద్ధపడినట్లు తెలిసింది.

## బోధ్ పట్టణంలో అబ్కారీ పన్ను విధింపు

బోధ్, మే 7—ఆదిలాబాద్ జిల్లా బోధ్ పురపాలక సంఘం శ్రీ అంబారావు అధ్యక్షతన ఇటీవల ప్రత్యేక సమావేశం జరిపి ఈ క్రింది వస్తువులపై అబ్కారీ పన్ను విధిస్తూ తీర్మానించింది

ఈ పన్ను విధింపు మే ఒకటవ తేదీ నుంచి అమలులోకి వస్తుంది.

విస్కీంపైన క్వింటాల్‌కు 25 పైసలు. సారాయిపై లీటర్‌కు 20 పైసలు. తక్కెరపై క్వింటాల్ బస్తాకు రెండు రూపాయలు, బెల్లంపై క్వింటాల్‌కు ఒక రూపాయి, తేయాకుపై 500 గ్రాములకు మూడు పైసలు. సిమెంట్‌పై టన్నుకు ఒకరూపాయి. ఇనుము, ఉక్కులపై టన్నుకు రెండు రూపాయలు 50 పైసలు ట్రాన్సిట్ పాస్ ఫీజు మోటారుపై రెండు రూపాయలు.

## ధరవరలు

### లివియన్ మార్కెట్

విజయవాడ, మే 7—

| | |
|---|---|
| కింది 1 కిలో గ్రాము | 235-00 |
| 10 గ్రాము | 2.40 |

### బొంబాయి మార్కెట్

| | |
|---|---|
| బంగారం | 165.25 |
| వెండి కిలో | 227.37 |
| [illegible] | 37 50 |
| [illegible] | 103.00 |

### ధాన్యం

| | |
|---|---|
| కొత్త అప్పుడు ధాన్యం 75 కిలో | 27-00 |
| కొత్తది | 25.75 |
| కొత్త యస్. కె. కె. ధాన్యం .. | 29.00 |
| కొత్త 24 నెంబరు ధాన్యం .. | 33-00 34-00 |
| కొత్త అప్పుడు ధాన్యం 75 .. బుగల | 25-75 |
| కొత్త అప్పుడు బియ్యం 100 కిలో | 57-00 |
| కొత్త యస్. కె. కె. 100 కిలో | 62-00 |
| కొత్త నెంబర్లు 100 కిలో | 73-00 |
| పాత అప్పుడు .. 100 కిలో | 50-00 |

### కొబ్బరికాయలు (1000)

| | |
|---|---|
| విజయవాడలో కొత్తవి | 175-00 |
| పాతవి | 232-00 |
| రామచంద్రపురంలో కొత్తవి | 140-00 |
| పాతవి | 200-00 |
| అమలాపురంలో కొత్తవి వెయ్యి | 135-00 |
| పాతవి | 190-00 |
| కాకినాడలో కొత్తవి | 140-00 |
| పాతవి | 195-00 |

## ప్రాచ్య భాషా పరీక్షల ఫలితాలు - ఆంధ్ర యూనివర్సిటీ ప్రకటన

వాల్తేరు, మే 7—1963 మార్చిలో జరిగిన ప్రాచ్య భాషా పరీక్షలలో దిగువ రిజిస్టర్ నెంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనట్లు ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రకటిస్తున్నారు :

### విద్యా ప్రవీణ - ప్రిలిమినరీ

114 266 267 268 270 393.

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని తర్వాత ప్రకటిస్తారు : 269.

### విద్యాప్రవీణ-ప్రిలిమినరీ-ఫైనల్

ఫస్ట్ క్లాస్ : లేదు.
సెకండ్ క్లాస్ : లేదు.
థర్డ్ క్లాస్ : 62 మాత్రమే.

### విద్యా ప్రవీణ - ఫైనల్

ఫస్ట్ క్లాస్ : లేదు.
సెకండ్ క్లాస్ : 273 274 457.
థర్డ్ క్లాస్ : 1 115 214 272 458

### భాషా ప్రవీణ - ప్రిలిమినరీ

పూర్తి పరీక్షలో :- 2 3 5 9 10 11 12 84 116 17 19 21 26 213 21 45 46 75 76 77 78 79 80 83 84 85 92 93 98 397 99 403 04 59 60 61 63 65 69 531 32 34 36 38

ఆధునిక భారతీయ భాషలలో - తెలుగు, హిందీ. ఒరియా :- 14 58 60 85 86 88 90 120 24 27 28 30 35 38 220 25 44 86 88 94 95 302 04 400 01 02 72 73 529 43 45.

సంస్కృతంలో :- 4 7 8 118 44 219 43 82 87 301 06 464 71 593 50 51.

ఈ దిగువ నెంబర్లు గల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు :

181 297 303 408 477 541 544

ఈ దిగువ నెంబరుగల అభ్యర్థి ఫలితాన్ని నిలిపివేశారు :- 479.

### భాషా ప్రవీణ - ఫైనల్

ఫస్ట్ క్లాస్ : లేదు.
సెకండ్ క్లాస్ : 147 54 56 309 13 15 484 552
థర్డ్ క్లాస్: 16 146 48 51 53 308 11 12 14 16 18 19 20 483 85 553 55

తెలుగులో : 145 49 52 58 226 310 17 417 18 87 556 63 65.

సంస్కృతంలో : 15 17 18 92 160 262 53 54 329 30 32 34 35 420 22 92 93 557 70.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు :

322 325 491 566 569 572 573.

### భాషా ప్రవీణ కోర్సుకు అడ్మిషన్ పరీక్ష

22 23 27 28 29 32 33 34 36 37 39 41 నుంచి 46 48 50 నుంచి 57 69 70 77 79 81 95 99 105 06 09 13 67 68 69 70 71 74 79 80 82 83 85 86 87 88 89 91 92 93 95 96 97 205 06 07 08 09 09-ఎ 11 12 13 35 37 40 41 56 57 58 59 65 336 37 నుంచి 41 43 44 45 48 నుంచి 53 61 62 63 65 69 70 73 78 80 81 82 84 88 89 424 25 26 28 29 32 33 36 38 44 46 47 48 52 53 96 97 98 590 02 04 06 07 08 10 11 13 14 17 18 19 20 22 23 74 76 78 89 90 94 97 99 604 08 09 10.

ఈ దిగువ నెంబర్లుగల అభ్యర్థుల ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు :—

255 262 263 387 527 577 595 600 612.

హిందీలో, మ్యూజిక్‌లో డిప్లమా పరీక్షల పి. ఒ. ఎల్. పరీక్ష ఫలితాలను తర్వాత ప్రకటిస్తారు.

## సరళ సంస్కృత పరీక్షా ఫలితాలు

గుంటూరు, మే 7— బొంబాయి భారతీయ విద్యాభవన్ వారిచే మార్చిలో జరుపబడిన సరళ సంస్కృత పరీక్షలలో ఈ క్రింది నెంబర్లుగల విద్యార్థులు ఉత్తీర్ణులైనారని సంస్కృత విశ్వపరిషత్, గుంటూరు శాఖ కార్యదర్శి శ్రీ నేతి సుబ్బారావు తెలియజేస్తున్నారు.

### సంస్కృత ప్రారంభ

విశేష యోగ్యత : 256. 271
ప్రథమ శ్రేణి : 261 263 266 267.
ద్వితీయ శ్రేణి : 262, 268, 270.
తృతీయ శ్రేణి : 264. 265. 269.

### సంస్కృత ప్రవేశ

విశేష యోగ్యత : 125 మాత్రం.
ప్రథమ శ్రేణి : 115. 119.
ద్వితీయ శ్రేణి : 121, 127. 128.
తృతీయ శ్రేణి : 117 మాత్రం.

### సంస్కృత పరిచయ

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : లేదు.
తృతీయ శ్రేణి : 47 48 50 51.

### సంస్కృత కోవిద

ప్రథమ శ్రేణి : లేదు.
ద్వితీయ శ్రేణి : 14 మాత్రం.
తృతీయ శ్రేణి : 13 మాత్రం.

## విజయవాడలో హిందీ తరగతులు

విజయవాడ, మే 7— విజయవాడ పట్టణ హిందీ ప్రేమీమండలి అడ్‌హాక్ కమిటీవారు ఈ దిగువ ప్రకటన నొస్తున్నారు

"ఏప్రిల్ 24 వ తేదీనుంచి హిందీ విద్యాలయం, దక్షిణ భారత హిందీ ప్రచారసభ, ఆంధ్ర శాఖా కార్యాలయంలో దక్షిణ భారత హిందీ ప్రచార సభవారి ప్రాథమిక, మధ్యమ, రాష్ట్రభాషా తరగతులకు శిక్షణ యివ్వబడుతున్నది. ఆయా తరగతులలో చేరగోరు విద్యార్థులు వెంటనే చేరవచ్చు."

తమ మృదుమధుర తేజంతో ఉత్తేజపరచడానికి

తారలు మన చేరువకే వస్తున్నారు!

తెలుగు సినిమా తారల ఉత్సవాన్ని
జారవిడువకండి

విజయవాడ 16-5-1963 (గాంధీ మునిసిపల్ హైస్కూలులో)

హైదరాబాద్ 17-5-1963 (ఫతే మైదాన్‌లో)

కర్నూలు 18-5-1963 (కాశిరెడ్డి వెంకటరెడ్డి స్త్రీల కళాశాలలో)

నాటికలు, నృత్యాలు, మ్యూజిక్ మరియు
మ్యాజిక్

దీనివల్ల వసూలు అయ్యే సొమ్ము అంతా జాతీయ రక్షణ నిధికి వెడుతుంది

హైదరాబాద్ ప్రదర్శనానికి టిక్కెట్లు రాష్ట్ర సమాచార కేంద్రంవద్ద,
ఫతే మైదాన్‌లోని ఫెస్టివల్ ఆఫీసువద్ద లభ్యమవుతాయి

1-5-63 తరువాత పోస్టాఫీసులో టిక్కెట్లవిలువకు 10 రెట్లు విలువగల నేషనల్ డిఫెన్స్ సర్టిఫికెట్లను కొనువారు టిక్కెట్లను ఉచితముగా పొందవచ్చును.

పోస్టలు అధికారులు ఫతే మైదాన్‌లో ప్రత్యేక కౌంటరు నెలకొల్పినారు. ఫోను నెంబరు: 35468